మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 112 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

మంగళవారం 23 జూలై 2024



నేటి నుంచి

## అసెంబ్లీ సమావేశాలు

- అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం
- ఆగస్టు 2 వరకు కొనసాగే అవకాశం
- పోలీసుల మూడంచెల భద్రతతో నిర్వహణ
- అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న విపక్షాలు
- హామీల అమలుతో ధీమాలో రాష్ట్ర ప్రభుత్వం
- రేపటి నుంచి శాసనమండలి సమావేశాలు

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. మూడంచెల భద్రతతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మంగళ వారం నుంచి శాసనసభ సమావేశాలు మిగతా 2లో..

## మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు

# రూ.10 వేల కోట్లు కేటాయించండి



- రాష్ట్రానికి రావాల్సిన నిధుల్వండి - కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసి కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల చేయండి- గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించే అవకాశం కల్పించండి - పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి
- హర్‌దీప్‌సింగ్‌పూరీ, జోషిలకు ముఖ్యమంత్రి వినతి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్.పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, మిగతా 2లో..

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీబిజీ

- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్,ఖర్గే,ప్రియాంకలతో భేటీ
- నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి చర్చ



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజిబిజిగా గడుపుతున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కలిశారు. ఆ తరవాత కాంగరెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపదాస్ మున్షీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియాంక, ఖర్గేలతతో సమావేశం అయ్యారు. నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటికానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ అంశాలను వివరించడంతో పాటు.. రైతు రుణమాఫీ, రాష్ట్ర బడ్జెట్ సెషన్ లో ఉండబోయే కీలక అంశాలను వివరించే చాన్స్ ఉంది. అలాగే ఈ నెలాఖరులో వరంగల్ లో రైతు కృతజ్ఞత సభను నిర్వహించే మిగతా 2లో..

### పాలీట్రిక్స్

కారు దిగి చెయ్యి
చెయ్యి చెయ్యిస్తే ,
చెవిలో కమలం
నేటి నేతలకు నమస్తే !

పరువు గిరువు
పట్టని పాలిటిక్స్
అన్నీ ఈ రోజులంత
ఫ్యాషన్ 'పాలిత్రిక్స్' !

-న్యాలకంటి నారాయణ
9346200066

## ఈ ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 6.5-7%

- ధరల సూచిని 2026 నాటికి 4.1 శాతానికి తగ్గించే లక్ష్యం
- ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మల



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కేంద్ర బడ్జెట్ 2024..ప్రవేశపెట్టే ముందు.. ఆర్థిక సర్వేను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. తేదీ లోక్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చాలా కీలకమైన అంశాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనా. మార్కెట్ అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయని.. అందుకు తగ్గట్టుగా రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. అయినా వృద్ధి రేటును కొనసాగుతుందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం.. ధరల సూచి 4.5 శాతంగా ఉంటుందని.. 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించటమే లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. దేశంలోని ప్రజలు 54 శాతం వ్యాధు లు, రోగాలకు కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే కారణం అని.. ఈ విషయంలో మార్పు అవసరం అని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. సమతుల్యమైన ఆహారం, నాణ్యమైన ఆహారం వైపు మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక సర్వే చెబుతోంది. చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. దీని వల్ల దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతులు పెంచటానికి ఈ పెట్టుబడులు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ప్రభావం ఉద్యోగులు, కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. పప్పు ధాన్యాల లోటు కొనసాగటం వల్ల.. దిగుమతులు తప్పవు అనేది స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. దేశంలోని బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు అద్భుతమైన పనితీరు చూపించటంతో.. ఆర్థిక ఒడుదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేస్తుంది. మిగతా 2లో..

## సభాసమయాన్ని విపక్షాలు వృధా చేస్తున్నాయ్

- సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకునే యత్నాలు
- బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాలని ఆకాంక్ష : మోడీ




న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తరువాత ఎన్డీయే సర్కార్ తొలి బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టబోతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు విలువైన సమయాన్ని ప్రతిపక్షాలు వృథా చేస్తున్నాయని ఆయన విమర్శించారు.'నేను బరువెక్కిన హృదయంతో చెబుతున్నా... కొందరు ఎంపీలు, ఇతరులను తమ నియోజకవర్గ సమస్యలపై సభలో మాట్లాడే సమయం ఇవ్వకుండా చేస్తున్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలి. సభలో నిరసనలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా నిశ్శబ్దం చేసేందుకు మిగతా 2లో..

## ఆరోగ్య శ్రీ ప్రక్షాళన

- ధరల సవరించిన రాష్ట్ర ప్రభుత్వం
- కొత్తగా 163 చికిత్సల చేరిక

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో ఆరోగ్యశ్రీ చికిత్సల ధరలను ప్రభుత్వం సవరించింది. 1375 ప్యాకేజీల ధరలను సవరిస్తూ జీవో 30ని విడుదల చేసింది. మిగిలిన 297 ప్యాకేజీ ధరల్లో మార్పు లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

## ప్రజా నాడి




## నీట్ వ్యవహారంపై లోక్‌సభలో దుమారం

- పరీక్షల విధానం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారింది
- అధికారపక్షాన్ని నిలదీసిన విపక్షనేత రాహుల్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజే 'నీట్' పేపర్ లీక్ అంశంపై అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. పేపర్ లీక్ అనేది తీవ్రమైన సమస్య అని, దీనికి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దేశంలో పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారిందన్నారు. డబ్బున్నోళ్లు విద్యావ్యవస్థను కొనేస్తున్నారని లక్షలాది మంది ప్రజలు నమ్ముతున్నారని, విపక్షాల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. దీనికి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వానికి ఎలాంటి దాపరికారాలు లేవని అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో 'నీట్' పరీక్షా పత్రం లీకేజీ అంశాన్ని రాహుల్ లేవనెత్తుతూ, పేపర్ లీక్‌పై మంత్రి తనను తప్ప అందరినీ నిందించారని అన్నారు. 'నీట్' విషయంలోనే కాకుండా మన పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉందని యావద్దేశానికి స్పష్టంగా అర్థమైందని, అయితే మంత్రి మాత్రం తనను తాను మినహాయించుకుని అందరినీ నిందించారని అన్నారు. అసలిక్కడ ఏమి జరుగుతోందో దాని మౌలిక సూత్రాలను కూడా ఆయన అర్థం చేసుకున్నట్టు తనకు అనిపించడం లేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తూ, ప్రశ్నాపత్రాల మిగతా 2లో..

## బీహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదు

లోక్‌సభలో స్పష్టతనిచ్చిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్–యునైటెడ్ (జేడీయూ).. బిహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బిహార్‌తో మిగతా 2లో..



## వణికిస్తున్న వరద

- ఉప్పొంగుతున్న గోదావరి,కృష్ణా నదులు
- శ్రీశైలానికి ఉరకలెత్తుతున్న కృష్ణా ప్రవాహం
- భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
- సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం
- భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతం
- రెండో ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రవాహం
- సహాయక చర్యలకు సిద్ధంగా అధికారయంత్రాంగం
- మేడిగడ్డకు భారీగా వరదనీరు
- 8,68,850 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- గోదావరి పరివాహకంలో సీతక్క పర్యటన
- వరదల పరిస్థితిపై మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్, భద్రాచలం, (ప్రజా మంటలు): రాష్ట్రంలో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధాన నదులు మిగతా 7లో..

మొదటి పేజీ తరువాయి

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

మొదలవుతుండగా, బుధవారం నుంచి శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. అసెంబ్లీ సమావేశాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా పోలీస్ శాఖ పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసింది. సమావేశాలు జరిగేటప్పుడు వివిధ వర్గాలు ఆందోళనలు చేసే అవకాశం ఉండటంతో గన్‌పార్క్ వద్ద, అసెంబ్లీ ప్రవేశ ద్వారాల వద్ద, అసెంబ్లీ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో పోలీసులు మొహరించనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు సివిల్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా బందోబస్తు నిర్వహిస్తారు. పాస్‌లు లేకుండా ఎవరినీ అనుమతించేది లేదని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాస్‌లు ఉన్నా కూడా తనిఖీలు నిర్వహించిన తర్వాతే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి ఇస్తారని అధికారులు తెలిపారు. మొదటి రోజున ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లాస్య నందితకు సభలో నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగే అవకాశం ఉంది. ఆ తర్వాత అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చ చేపట్టాలి? తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. వచ్చే నెల రెండో తేదీ వరకు ఈ అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నారు. ఈ సమావేశాలు ఎప్పటి వరకు జరుగుతాయన్నది రేపటి బీఏసీ సమావేశంలో అధికారికంగా నిర్ణయం తీసుకున్న తర్వాత వెల్లడించనున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి శాసన సభాపక్షం మంగళవారం సమావేశం కానుంది. శాసనసభ వాయిదా పడిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం బీఆర్ఎస్ఎల్పీ భేటీ జరగనుంది. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.మరోవైపు బీజేపీఎల్పీ నేడు సమావేశమైంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు, అనుసరించాల్సిన ఎత్తుగడలపై ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ హాజరై, శాసన సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేలా మార్గ నిర్దేశనం చేశారు.

### మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు

# రూ.10 వేల కోట్లు కేటాయించండి

అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి...ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు. అందువలన బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం, జహీరాబాద్ ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, సురేష్ షెట్కార్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీబిజీ

అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినందున.. ఢిల్లీ పర్యటనలో రాహుల్‌ను కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిసింది. అగ్రనేతలతో భేటీకి ముందు పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తో రేవంత్ భేటీ కానున్నారు. ఈ సమావేశంలో పీసీసీ కొత్త చీఫ్ నియామకం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చించనున్నారు. ఢిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్ చేయనున్నారు. ఇందులో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నట్లు సీఎంవో వర్గాల ద్వారా తెలిసింది.

# నీట్ వ్యవహారంపై లోక్‌సభలో దుమారం

లీకేజీలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని అన్నారు. కొన్ని సెంటర్లలో 2000 మందికి పైగా పాసయ్యారని, విద్యాశాఖ మంత్రి ఇక్కడ ఉన్నంతవరకూ విద్యార్థులకు న్యాయం జరగదని అన్నారు.నీట్ ప్రశ్నాపత్నం లీకేజీ వ్యవహారంపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వం ఏదీ దాచిపెట్టడం లేదని, నిజానిజాలను సుప్రీంకోర్టుకు తెలియజేసిందని, ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టు విచారణలో ఉందని చెప్పారు. కోర్టు ఇచ్చే ఆదేశాల గురించి మనం ఎదురుచూద్దామని చెప్పారు. ఈ ఏడాది మే 5న నీట్-యూజీ పరీక్ష జరిగినప్పుడు పాట్నాలో పేపర్ లీక్ చోటుచేసుకోవడం మినహా గత ఏడేళ్లలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేవన్నారు. ప్రస్తుతం నీట్ పేపర్ లేకేజీ వ్యవహారంపై సీజేఐ నేతృత్వంలో విచారణ జరుగుతున్నందున వాస్తవాలన్నీ బయటకు వస్తాయని చెప్పారు. ఎన్‌టీఏ ఏర్పాటు చేసినప్పటి నుంచి 240కి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 5 కోట్ల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 4.5 కోట్ల మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే.. విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. 'గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్‌లీక్‌ల విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. ఇదిలాఉంటే.. కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

# కావడి యాత్ర ముందు దుకాణాలపై పేర్లు..

## ఉత్తరాఖండ్, యూపీ ప్రభుత్వ ఆదేశాలపై స్టే

### - ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రకటించిన సుప్రీం



న్యూఢిల్లీ,జూలై22 (ప్రజామంటలు): కావడి యాత్ర మార్గంలోని హోటళ్లు, తోపుడుబండ్ల ముందు వాటి యజమానులు, సిబ్బంది పేర్లు పెట్టాలంటూ ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు సోమవారంనాడు 'మధ్యంతర స్టే' ఇచ్చింది. అత్యున్నత న్యాయస్థానం నిర్ణయంపై విపక్షాలు హర్షం వ్యక్తం చేయగా, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కీలక భాగస్వామి జనతాదళ్ యూనైటెడ్ సైతం తీర్పును స్వాగతించింది. యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వ ఆదేశాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, తినుబండారాల విక్రేతలు తమ దుకాణాల వద్ద యజమానులు, ఉద్యోగుల పేర్లు ప్రదర్శించాలంటూ బలవంతం చేయరాదని న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎస్ భట్టితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను జేడీయూ ప్రతినిధి కేసీ త్యాగి స్వాగతించారు. సమాజాన్ని విడగొట్టేలా ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయనే ఆందోళనలు తమకు ఉన్నాయన్నారు. ఈ విజయాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్టు కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేర చెప్పారు. యోగి సర్కార్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ వ్యతిరేకమని కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీ మొత్తం చెప్పాయని, ప్రధాని మంత్రి ఇప్పటికైనా తమ ముఖ్యమంత్రులకు 'రాజధర్మం' గురించి వివరించి, ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా చూస్తారని ఆశిస్తున్నామని అన్నారు. శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పును తమ పార్టీ స్వాగతిస్తోందని, అధికార బీజేపీ ఈ తరహా దిగజారుడు రాజకీయాలు జరుపుతోందని అన్నారు

# ఈ ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 6.5-7%

ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు, దేశంలోని క్లిష్టమైన ఆర్థిక రంగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే స్థానిక ఉత్పత్తులు, వినియోగం ద్వారానే అడ్డుకట్ట వేయొచ్చని అభిప్రాయపడింది ఆర్థిక సర్వే. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు.బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది. భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్‌లది కీలకపాత్ర. భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే అభిప్రాయం.

### సభాసమయాన్ని విపక్షాలు

# వృధా చేస్తున్నాయ్

ప్రయత్నించారని మోదీ అన్నారు. ఇదివరకు జరిగిన సభల్లో రెండున్నర గంటలు నాపై ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు మాట్లాడాయి. ప్రజాస్వామ్య సంప్రదాయాల్లో ఇలాంటి వ్యాఖ్యలకు తావుండదు. వీటన్నింటినీ దేశం నిశితంగా పరిశీలిస్తోంది. విపక్షాలు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలి. కనీసం ఈ సమావేశాలైనా సజావుగా సాగుతాయని ఆశిస్తున్నా. 2014 తర్వాత కొంతమంది ఎంపీలు ఒకసారి, మరికొందరు రెండోసారి గెలిచారని అన్నారు. కానీ.. విపక్షాల అరుపుల మధ్య వారిలో చాలా మంది వారి సమస్యలను సభాసాక్షిగా వినిపించలేకపోయారు. ఇక నుంచైనా సమావేశాలను సజావుగా సాగనిస్తూ.. ప్రజల ఆకాంక్షలను సభలో వినిపించనివ్వండి. 60 సంవత్సరాల తరువాత వరుసగా మూడు సార్లు ఓ పార్టీ అధికారంలోకి రావడం ఇదే తొలిసారి. మూడోసారి అధికారం చేపట్టాక తొలి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం అని మోదీ వ్యాఖ్యానించారు. సుపరిపాలనకు ఈ బడ్జెట్ ముఖ్యమైనది. రాబోయే 5 ఏళ్లకు ఇది దిశానిర్దేశం చేస్తుంది. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి బలమైన పునాది అవుతుంది. గత మూడేళ్లలో దేశం 8 శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. దేశంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం ఉంది. అందుకు తగినట్లు వేల సంఖ్యలో కంపెనీలు భారత్‌కి వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయ్. లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయ్' అని మోదీ పేర్కొన్నారు.

### బీహార్‌కు ప్రత్యేక హోదా

# సాధ్యం కాదు

### లోక్‌సభలో స్పష్టతనిచ్చిన కేంద్ర ప్రభుత్వం



పాటు వెనకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా..? అని జేడీయూ ఎంపీ రామ్‌ప్రిత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. దీనికి ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జేడీయూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే.. తాము ప్రత్యేక ప్యాకేజీని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడీ విమర్శలు గుప్పించింది. 'కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జేడీయూ ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి' అని ఎద్దేవా చేసింది.

# ధర్మపురి క్షేత్రానికి శాశ్వత త్రాగు నీటి పరిష్కారం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి జూలై 22 (ప్రజామంటలు): ప్రాచీన పుణ్య క్షేత్ర మైన ధర్మపురి పట్టణానికి త్రాగునీటి సరఫరాలో ఇబ్బందుల నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని తాము అకుంఠిత దీక్షతో కృషి దాల్పుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామ సమీపంలోని వాటర్ ఫిల్టర్ బెడ్ ను సోమవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ధర్మపురి మున్సిపాలిటీ, అలాగే మండలానికి దూరంగా ఉన్న డబ్బా పథకంపై ఆధార పడకుండా శాశ్వత నీటి పరిష్కారం చూపే విధంగా అమృత్ స్కీమ్ కింద సుమారు 17 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంక్లు ఏర్పాటు చేసి కమలాపూర్ ఫిల్టర్ బెడ్ నుండి పైప్ లైన్ ద్వారా నీటిని నింపి ధర్మపురి ప్రాంతానికి నీరు అందించే విదంగా రూపకల్పన చేయడం జరిగిందని, దానికి సంబంధించి ఇరిగేషన్, గ్రిడ్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్ గారితో కలిసి కమలపూర్ ఫిల్టర్ బెడ్ ను సందర్శించడం జరిగిందని, దీనికి సంబంధించిన వాటర్ ఫీడింగ్ గురించి అధికారులతో మాట్లాడటం జరిగిందని, దానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని,గత ప్రభుత్వంలో పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల తలాపున గోదావరి ఉన్న ఎక్కడో ఉన్న డబ్బా నుండి నీరు అందించే పరిస్థితి ఉండేదని,పైప్ లైన్ లో ఏదైనా సమస్యలు ఏర్పడితే 2 నుండి 3 రోజుల వరకు నీరు అందించే పరిస్థితి ఉండేది కాదని, తాను ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు ధర్మపురి నియోజకవర్గానికి త్రాగు, సాగు నీరు అందించే విషయంలో శాశ్వత పరిష్కారం చూపాలని కోరడం జరిగిందని, దానికి సంబదించి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అవసరం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న ఎపిని పునరుజ్జీవంప చేస్తాం

- గత ఐదేళ్లలో విధ్వంస పాలనతో అభివృద్ధి కుదేలు
- 60 శాతం మేరకు తగ్గిన మూలధన వ్యయం
- మూడు రాజధానుల పేరుతో అమరావతి విధ్వంసం
- యువత, నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశా నిస్పృహలు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తమ ముందున్న లక్ష్యం
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం







అమరావతి,జూలై 22 (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ నాయకుడని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. విభజన వల్ల ఏపీకి నష్టం కలిగింది. రాజధాని హైదరాబాద్‌ను కోల్పోయాం. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఏపీ అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు నష్టాలను చవిచూశాయి. ఎన్నికల పక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. మార్పు కావాలని ప్రజలు ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉందని గవర్నర్ అన్నారు. గత ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోలేదు. రాష్ట్ర మూలధన వ్యయం 60 శాతం మేరకు తగ్గింది. జల వనరులు, రవాణా, రోడ్లు, భవనాలు వంటి శాఖలను నిధుల కొరత వెంటాడుతోంది. ఫలితంగా జల వనరులపై మూలధన వ్యయం 56 శాతం మేరకు తగ్గింది. రోడ్లు, భవనాల్లో 85 శాతానికి తగ్గింది. రాష్ట్ర సొంత పన్ను రెవెన్యూ వార్షిక వృద్ధి రేటు 12.8 శాతం నుంచి 8.1 శాతానికి పడిపోయింది. రెవెన్యూ వ్యయం 7.8 శాతం నుంచి 10.5 శాతానికి పెరగ్గా మూలధన వ్యయం వృద్ధి 26.4 శాతం నుంచి 3.4 శాతానికి క్షీణించిందని పేర్కొన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర బిందువుగా భావించిన అమరావతి రాజధాని ప్రాంతం పూర్తిగా నాశనమైంది. అమరావతి కలను నీరుగార్చే ప్రయత్నం చేస్తూ, ప్రభుత్వం వికేంద్రీకరణ పాలన ముసుగులో మూడు రాజధానుల ఆలోచనతో ప్రజలను గందరగోళానికి గురిచేసింది. ఇలాంటి విధ్వంసకర నిర్ణయాలు, వాటి



పర్యవసానాలను పట్టించుకోకపోవడం యువతలో, ఉద్యోగార్థులలో అశాంతికి దారి తీసిందని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు అనుకూలంగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. భారతదేశపు రైస్ బౌల్ 'అన్నపూర్ణ'గా ప్రసిద్ధి చెందిన ఈ రాష్ట్రం ఆహార భద్రతను కల్పించడంలో ఇతర రాష్ట్రాలకు మద్దతునిస్తుంది. స్వయం సహాయక బృందం విధానంలో అగ్రగామిగా,పేద మహిళల్లో పారిశ్రామికతత్వం, ఆదాయ మరియు పొదుపు విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆంధప్రదేశ్ ఒక ఉదాహరణగా నిలిచింది. సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించడం అనేది రాష్ట్రం దార్శనికతకు మూలస్తంభం అన్నారు. పారదర్శకత లోపించిన గత ప్రభుత్వ దుష్పరిపాలన, గత ఐదేళ్ళ పాలనలో వ్యవస్థల వైఫల్యాలు వివరించేందుకు శ్వేతపత్రాలను విడుదల చేసింది. తగ్గిన రాష్ట్ర ఆదాయం ఫలితంగా అత్యవసరంగా చేయాల్సిన కనీస చెల్లింపు బాధ్యతా వ్యయాన్ని భరించడం నూతన ప్రభుత్వానికి కష్టతరంగా మారింది. జీతాలు, పింఛన్ల భారీ బకాయిలు, సుమారు రూ.10 లక్షల కోట్ల రుణ భారానికి రుణం తిరిగి చెల్లింపులు. విద్యుత్ రంగ బకాయిల చెల్లింపులు, పౌర సరఫరాలు, ఇతర అప్పుల చెల్లింపులు సవాలుగా మారడంతో గత ఐదేళ్లలో మొత్తం అప్పులు రెట్టింపు కంటే మించిపోయాయని అన్నారు. ప్రభుత్వ పరిపాలనను తిరిగి గాడిలో పెట్టడం చాలా సవాలుతో కూడుకున్న పని అని పేర్కొన్నారు.ఇప్పటికే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడం ప్రారంభిం చిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డిఎస్సి, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, పింఛన్లను పెంపు స్కిల్ గణన ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చామని అన్నారు. పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రూ.5 లకే అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారం ఇవ్వడం వంటి ట్రేడ్మార్క్ పాలన ప్రారంభించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో అన్ని ప్రయత్నాలను చేస్తుందని గవర్నర్ విశ్వసించారు. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి సహా కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేయూతను అందించి రాష్ట్రానికి ఉదారంగా సహాయాన్ని అందించాలని విజ్ఞప్తులు చేసినట్టు పేర్కొన్నారు. ఆందోళనకరమైన ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించే మార్గాలను అన్వేషించడానికి సమిష్టి ఆలోచన, మేధావులు, విద్యావేత్తలతో విస్తృతమైన చర్చలు అవసరమన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ అనే నూతన అభివృద్ధి నమూనా దృష్ట్యా స్వల్ప, మధ్యస్థ, దీర్ఘకాలిక ప్రణాళికల అభివృద్ధి వ్యవస్థను పునఃప్రారంభించే మార్గాలను అన్వేషించాలి. ఐదేళ్ళలో జరిగిన వాస్తవ నష్టం ఇంతవరకు బహిరంగ చర్చకు రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు విభిన్నమైన, క్లిష్టతరమైన పరిస్థితుల్లో ఉన్నామని, అధికారంలోకి వచ్చామన్న సంతోషం ఎవరిలో లేదన్నారు. ప్రజల ఆకాంక్షలు తక్షణమే నెరవేర్చే మార్గం కూడా లేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, అర్థవంతమైన చర్చల తరువాత బడ్జెట్‌కు వెళ్ళాలని ప్రభుత్వం తేల్చి చెప్పింది. కష్టాలను చూస్తూ కుంగిపోవడం కంటే ఉన్న అవకాశాలను వినియోగించుకొని ప్రజలకు న్యాయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వం ముందు ఉన్న కర్తవ్యమని గవర్నర్ తన ప్రసంగంలో తెలిపారు.

## గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు


**ఐదురోజుల పాటు సమావేశాల నిర్వహణ**

**బిఎసి సమావేశంలో నిర్ణయం**

**సమావేశానికి వైకాపా గైర్హాజరు**

**గవర్నర్‌ను రాచమార్గంలో రప్పించామన్న స్పీకర్**

అమరావతి,జూలై 22 (ప్రజా మంటలు): ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం పూర్తయింది. ఈ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, విష్ణు కుమార్ రాజు హాజరయ్యారు. సమావేశాల అజెండాను బీఏసీ ఖరారు చేసింది. 5 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. కాగా సభలో శ్వేత పత్రాలను విడుదల చేసేలా అధికార పక్షం ప్రతిపాదించింది. కాగా బీఏసీ సమావేశానికి వైసీపీ సభ్యులు గైర్హాజరు అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. గత సమావేశాల వరకూ గవర్నర్‌ను అసెంబ్లీకి దొడ్డిదారిన తెచ్చినట్లుగా చుట్టూ తిప్పి వెనుక నుంచి తీసుకొచ్చేవారని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ... ఈ సమావేశాలకు గవర్నర్‌ను రాచమార్గంలో ముందు వైపు నుంచీ తీసుకొచ్చామన్నారు. అసెంబ్లీకి రాచమార్గం ఉండాలనే గోడ కూల్చి గేట్-2 తలుపులు తీశామని తెలిపారు. నలుగురు ప్యానల్ స్పీకర్లను పెట్టుకోమని సీఎం సూచించారన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 వరకు జరుగుతాయన్నారు. రెండుబిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్ట నుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు



బిల్లుతో పాటు ఆరోగ్య విశ్వవిద్యాలయాని కి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ బిల్లు కూడా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కొన్ని శ్వేత పత్రాలు ప్రవేశ పెట్టనుందని తెలిపారు. 88మంది మొదటిసారి గెలు పొందిన ఎమ్మెల్యేలు ఉన్నందున వచ్చే సమావేశాల్లోపు వారికి శిక్షణ ఇస్తామన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు 80 శాతం మేర పూర్తయ్యాని అన్నారు. ఆరు నెలల్లోగా వాటిని సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. తొమ్మిది నెలల్లో అందుబాటులోకి తెస్తామని అధికారులు చెప్పారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. కాగా.. ఈరోజు ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. సభ మొదలైన వెంటనే ఉయయసభలను ఉద్దేశించిన గవర్నర్ నజీర్ ప్రసంగించారు.

## ఎపి అసెంబ్లీలో ఆసక్తికర ఘటన

### జగన్‌తో ఎమ్మెల్యే రఘురామ భేటీ



అమరావతి,జూలై 22 (ప్రజా మంటలు): ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మాజీ సీఎం జగన్, తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు మధ్య సంభాషణ జరిగింది. సమావేశాలు జరిగినన్ని రోజులూ సభకు రావాలని జగన్‌ను రఘురామ కోరగా.. హాజరవుతానని ఆయన బదులిచ్చారు. వాళ్లిద్దరూ ఇంకా ఏం మాట్లాడుకున్నారనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో వైకాపా ఎంపీగా ఉంటూనే రఘురామ అప్పటి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వైకాపా ప్రభుత్వం, జగన్ తీరును ఎప్పటికప్పుడు ఎండగట్టేవారు. ఈ క్రమంలో రఘురామ అరెస్ట్ తదితర పరిణామాలు జరిగాయి. ఆ తర్వాత కూడా ఆయన వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలో జగన్, రఘురామ ఏం మాట్లాడుకున్నారనేదానిపై చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్‌ను ఆయన ఛాంబర్‌లో భాజపా ఎమ్మెల్యేలు కలిశారు. చాలా మంది వైకాపా నేతలు భాజపా వైపు చూస్తున్నారనే అంశంపై వారి మధ్య కాసేపు చర్చ జరిగింది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆ పార్టీ నేతలు తెలిపారు. అలాంటిది ఏదైనా ఉంటే ఉమ్మడిగా నిర్ణయిద్దామని చెప్పారు.

## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

- పూర్తిగా దగ్ధం అయిన ఆరికార్డులు
- అసెంబ్లీలో సమీక్షించిన సిఎం చంద్రబాబు
- వెటంనే విచారణకు ఆదేశం
- సంఘటనా స్థలానికి డిజిపి, సిఐడి చీఫ్
- ఉద్యోగి గౌతమ్‌పై అనుమానాలతో అరెస్ట్






అమరావతి,జూలై 22 (ప్రజా మంటలు): అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై అత్యవసర విచారణకు ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డీజీపీ ద్వారకా తిరుమలరావుకు ఆదేశాలు జారీ చేశారు. సిఎం ఆదేశాలతో డీజీపీ, సీఐడీ చీఫ్ మదనపల్లెకు బయలుదేరారు. అగ్నిప్రమాదంలో కీలక దస్త్రాలు కాలిపోయినట్లు సమాచారం. నూతన సబ్‌కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి కొన్ని గంటల ముందే ఈ ఘటన చోటు చేసుకోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అగ్నిప్రమాదమా? కుట్రపూరితమా? అనే అంశంపై విచారణకు సీఎం ఆదేశించారు. ఈ ఘటనలో ఉద్దేశపూర్వకంగానే భూముల దస్త్రాలు తగులబెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇందులో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయం సిబ్బంది విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అయితే ఈ మంటల్లో విలువైన రెవెన్యూ రికార్డులు దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి 12 గంటల వరకు ఉన్నట్లు సమాచారం. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలోనే సమీక్ష నిర్వహించారు. తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. సమీక్షకు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్హా, సీఎంవో అధికారులు హాజరయ్యారు. అగ్నిప్రమాదంలో అసైన్డ్ భూముల దస్త్రాలు దగ్ధమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ నేపథ్యంలో సీసీ ఫుటేజ్ సహా సమస్త వివరాలు బయటకు తీయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. రాత్రి 11.24 గంటలకు ప్రమాదం జరిగినట్లు ఆయనకు జిల్లా అధికారులు వివరించారు. ఘటనపై జిల్లా అధికారుల సత్వర స్పందన లేకపోవడంపై సీఎం ఆరా తీశారు.ఆదివారం అర్ధరాత్రి వరకు కార్యాలయంలో గౌతమ్ అనే ఉద్యోగి ఉన్నట్లు గుర్తించారు. ఆ సమయం వరకు ఉద్యోగి ఉండటానికి కారణాలు తెలుసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఉద్యోగి ఎందుకు వెళ్లాడు.. ఏ పని కోసం వెళ్లాడు? అనే వివరాలను అడిగారు. ఘటన జరిగిన సమయం లో విధుల్లో గౌతమ్ ఉన్నాడని అధికారులు వివరించారు. ఘటనాస్థలికి పోలీసు జాగిలాలు వెళ్లాయా, ఏం విచారణ చేశారని సీఎం ప్రశ్నించారు. ఫోరెన్సిక్, ఇతర ఆధారాల సేకరణ విషయంలో జాప్యంపై నిలదీశారు. ఘటన సమయంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపైనా విచారణ జరపాలన్నారు. సీసీ కెమెరా దృశ్యాలు వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అక్కడ సంచరించిన వ్యక్తుల వివరాలు సేకరించాలన్నారు. నేరాలు చేసి సాక్ష్యాల చెరిపేతలో ఆరితేరినోళ్లు మొన్నటి వరకు అధికారంలో ఉన్నారని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన ఈ తరహా ఘటనలను అధికారులు మరిచిపోకూడదన్నారు. సాక్ష్యాల చెరిపివేత కోణంపై లోతుగా దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఘటనపై సమగ్ర వివరాలు తన ముందుంచాలన్నారు.

# మట్టిలో మొలకెత్తి న 'జూకంటి' అక్షరాలు..

**శ్రమైక జీవన ఆర్తికి అక్షర రూపాలు ..**
**ప్రపంచీకరణ నేపథ్యం, సామాన్యుడి ధిక్కార స్వరం..**




(దాశరథి అవార్డు ప్రధానం సందర్భంగా)

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రం లో జన్మించిన జూకంటి జగన్నాథం సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ లో ఉద్యోగిగా, సిరిసిల్లకు వస్తూ వస్తూ తన చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న మార్పులను, గ్రామీణ సమాజంలో "తెరువు"ను కోల్పోతున్న సామాన్య వృత్తిదారుల జీవితాలను ఆర్తిగా, అక్షరాలు గా మట్టిలో సాగుచేసి తన సాహిత్య వికాసానికి దారులు వేస్తారు.(పాలు పెరుగు అమ్మడం కోసం తంగళ్ళపల్లి నుండి సిరిసిల్లకు నెత్తిపై గంపలను ఎత్తుకొని వచ్చే గ్రామీణ మహిళలు కనుమరుగైన తీరు తన కథలో, కవిత్వంలో దర్శనం ఇస్తుంటుంది).

మానేరు వాగంత స్వచ్ఛంగా జూకంటి జగన్నాథం రాసిన అక్షరాలు కవిత్వమై, కథై, వ్యాసమై వర్తమాన సమాజాన్ని పట్టి చూపి పాఠకులను పలకరిస్తుంటాయి. మనసుగల్ల మట్టి మనుషుల ఆత్మీయత కేంద్రంగా చేసుకొని, సామాన్యుల స్వరమై పలకరిస్తుంటాయి.
వలసల దుఃఖాన్ని చూసిన జూకంటి సమస్య మూలాలను వెతుకుతూ రాసిన 'వలస" కథ, 1986 లో సిరిసిల్ల చేనేత బతుకు చిత్రాలను పాఠకుల ముందు ఉంచినప్పుడు, గుండె బరువెక్కక మానదు. ఆంధ్రజ్యోతి వీక్లీ దీపావళి కథల పోటీల్లో అప్పట్లో ఆ కథ ద్వితీయ బహుమతి వచ్చింది.

బహుశా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై సాహిత్య రంగంలో ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చి రాసిన వారు జూకంటి జగన్నాథం. వలస కథ నుంచి వైపని కవిత్వ సంకలనం చేనేత వృత్తిదారుల జీవన సంఘర్షణ అక్కరకురానీ పాలకుల పరామర్శలు నడుస్తున్న వర్తమానంలో నిలదీసి ప్రశ్నిస్తున్నట్లె అనిపిస్తది.

ప్రపంచీకరణ విష వలయం గ్రామాలను పట్టణాలను చుట్టివేస్తున్న క్రమంలో ఆనవాళ్లు కోల్పోయి గ్రామీణ వృత్తిదారుల జీవనం విచ్చిన్నం అవుతున్నప్పుడు ఆర్థిగా జూకంటి తన సాహిత్యంలో హక్కును చేర్చుకున్న దృశ్యాలే కనిపిస్తాయి.

జూకంటి జగన్నాథం సుదీర్ఘ సాహితీ ప్రయాణంలో ఇప్పటివరకు వచ్చిన రచనలు కవిత్వం పాతాళగరిగే(1993). ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (1996). గంగడోలు (1998). వాస్కోడిగామా డాట్ కాం. (2000). బోడ్డు తాడు (2002). ఒకరోజు పది గాయాలు (2004). కథ సాహిత్యం వై పని (2005) తల్లి కొంగు (2006). పిడికెడు కలలు.. దోసెడు కన్నీళ్లు (2008). తారంగం (2009). రాజపత్రం (2011). చిలుక రహస్యం (2013). జూకంటి సమగ్ర కవిత్వం నాలుగు భాగాలు (2013). చెట్టును దాటుకుంటూ (2015). ఊరు ఒక నారుమడి (2018). సద్ది ముల్లె (2020) ప్రచురణాలుగా వచ్చాయి. తన రచనలు ప్రపంచీకరణ నేపథ్యంలో కూలిపోతున్న జీవితాలు, పాత్రలే అనేక రూపాల్లో ప్రశ్నిస్తూనే, ధిక్కారస్రాన్ని వినిపిస్తుంటాయి.
జూకంటి సాహితీ ప్రయాణం లో అవార్డులు తనను వచ్చినట్లు కనిపిస్తుంది. కాకపోతే తెలంగాణ సాయుధ పోరాట కాలాన్ని తన చిల్లర దేవుళ్ళు నవలలో చిత్రీకరించిన దాశరథి కృష్ణమాచార్య ఆనాటి సామాజిక పరిస్థితిని కండ్ల ముందు ఉంచారు. సరిగ్గా నాలుగు దశాబ్దాల తెలంగాణ గ్రామీణ జీవనంతో పాటు తెలంగాణ యాసలు జరుగుతున్న పరిణామాలు తన రచనల్లో చిత్రీకరించిన ఆర్తి గల కవి దాశరథి కృష్ణమాచార్య పేర ఉన్న అవార్డును రాష్ట్ర ఏర్పాటు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా, జూకంటి జగన్నాథంకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దాశరథి పురస్కారానికి ఎంపిక చేయడం సందర్భోచితం.

**- అల్లే రమేష్,**
**సిరిసిల్ల, 9030391963**

## గురువు గొప్పతనం

క్షీరము నిచ్చేది ధేనువు
జ్ఞానము నిచ్చేది గురువు
దేవ గురువు బృహస్పతి
గురుదేవుడేప్పుడూ సరస్వతే!!

అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించేది గురువు
మంచి మనిషిగా తీర్చిదిద్దేది గురువు
మంచిని బోధించేది గురువు
గురువు లేని విద్య గుడ్డి విద్య!!

విజ్ఞానం పంచేది గురువు
తన విద్యను ధారపోసేది గురువు
ప్రపంచంలో అన్నిటికీ రెండు కొమ్ములే ఉంటే
మూడు కొమ్ములు ఉన్నవాడు గురువు!!

దేవులపల్లి రమేశ్.
నంగునూర్, సిద్దిపేట జిల్లా
చరవాణి :-9963701294

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## కలామ్ కు సలామ్

అబ్దుల్ కలామ్ కు
సలామ్
కలలు కనుమన్నాడు
కంటూనే ఉన్నాను
కష్టం లేకుండా!

సాకారం
చేసుకోమన్నాడు
కావడం లేదు
కష్టం లేకుండా
సాధించగలమా
ఇష్టమయినది!

అల్లావుద్దీన్ లేడు
అద్భుత దీపం ఇవ్వడానికి!

జగ్గయ్య.జి
9849525802

# వ్యక్తిత్వం కంటే - అవినీతి సంపద విలువైనదా?



గడప రఘుపతిరావు

ఒక వ్యక్తి తన కుటుంబంతో కలిసి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన మరియు సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి డబ్బు చాలా ముఖ్యం అనడంలో సందేహం లేదు. అందుకే ప్రజలు వివిధ వృత్తుల ద్వారా డబ్బు సంపాదించడానికి ప్రయత్నిస్తారు. కష్టపడి పనిచేసి, తాను ఎంచుకున్న వృత్తి ద్వారా నిజాయితీగా డబ్బు సంపాదించి అభివృద్ధి చెందిన వ్యక్తిని సమాజం ఎంతగానో గౌరవిస్తుంది. తాను ఎంచుకున్న వృత్తిని, తన కృషిని నమ్ముకోకుండా అవినీతి మార్గాల ద్వారా డబ్బు సంపాదించే వ్యక్తికి సమాజంలో గౌరవం ఉండదు.
అవినీతి సంపాదన అంటే మనం నిర్మించుకున్న చట్టాలకు విరుద్ధంగా మోసం చేసి, రౌడీయిజం చేసి, నేరాలు చేసి , అధికారంతో ప్రభుత్వ ఉత్తర్వులను సైతం తమకు అనుకూలంగా మార్చుకుని సంపాదించిన డబ్బు. ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన డబ్బుని కూడా సొంత ఖాతాలలోకి మళ్లించుకోవడం అక్రమ సంపాదనకు పరాకాష్ట. సమాజంలో విద్య, వైద్యం, రాజకీయాలతో సహా అనేక వృత్తులు ఉన్నాయి.అయితే, విద్య, వైద్యం, రాజకీయాలలో చేసిన కృషిని ఒక వృత్తిగా కాకుండా ఒక సేవగా గుర్తిస్తారు. అంటే విద్య, వైద్య, రాజకీయ రంగాలు సేవా రంగాలుగా గుర్తింపు పొందాయి. కానీ ఈ మూడు రంగాలు నేటి సమాజంలో అవినీతికి మూలాలుగా మారుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇది దురదృష్టకరమైన విషయం.
విద్య, వైద్య మరియు రాజకీయాలు సమాజానికి, రాష్ట్రానికి మరియు దేశానికి వెన్నుముక లాంటివి. ఒక దేశం జ్ఞానదేశంగా అభివృద్ధి చెందాలంటే ఆ దేశ విద్యా విధానంలో సృజనాత్మకతను, వ్యక్తిత్వ వికాసాన్ని, సామాజిక దృక్పథాన్ని పెంపొందించగల బోధనా పద్ధతులు ఉండాలి. ఒక దేశం ఆరోగ్యంగా ఉండాలంటే ఆ దేశ వైద్యరంగం నిస్వార్థమైన సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి. ఒక దేశ శాంతి భద్రతలు, ప్రజల జీవన ప్రమాణాలు ఉన్నతంగా ఉండాలంటే ఆ దేశ రాజకీయ వ్యవస్థ దృఢమైన, న్యాయమైన పాలనా వ్యవస్థలను కలిగి ఉండాలి. ఈ మూడు రంగాలు పటిష్టంగా ఉంటే ఆ దేశం సుస్థిరాభివృద్ధిని సాధిస్తూ పురోగమిస్తుంది.
అయితే, విద్యా వ్యవస్థ పూర్తిగా (కొద్ది శాతం మినహాయిస్తే) వ్యాపార రంగంగా మారడం, విద్యార్థులను అభ్యాసకులుగా కాకుండా వినియోగదారులుగా భావించడం, కళాశాల సీటును విజ్ఞానాన్ని పొందే ప్రవేశంగా కాకుండా విక్రయించే వస్తువుగా పరిగణించడం, కేవలం పరీక్షలో మార్కులను సంపాదించడమే లక్ష్యంగా బోధనా పద్ధతులు ఉండడం, మొదలగు కారణాల వలన అధిక శాతం విద్యార్థులలో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక దృక్పథం లోపిస్తున్నాయి. ఈ లోపాల కారణంగా, మంచి గ్రేడులతో డిగ్రీలు పొందుతున్న విద్యార్థులు కూడా నైపుణ్య లోపాల వలన జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడలేకపోతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన నాణ్యమైన విద్యను అందించకుండా అత్యధిక ఫీజులను వసూలు చేయడం ఒక విధంగా అక్రమార్జనే.
వైద్య రంగాన్ని గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఇది ప్రస్తుతం అత్యంత లాభదాయకమైన వ్యాపారంగా మారింది. పేదల నుండి ధనవంతులు వరకు లక్షల రూపాయలు చెల్లించి వైద్యం చేయించుకోవాల్సి వస్తుంది. ఒక వైద్యానికి ఎంత ఖర్చవుతుందో అంతవరకే బిల్లు వేసే సంప్రదాయం ఏనాడో పోయింది. అవసరం ఉన్నా లేకపోయినా పరీక్షలు చేసి లక్షల రూపాయలు ప్రజల నుండి దోచుకుంటున్నారు.
అత్యంత ప్రభావవంతమైన రంగం రాజకీయం. ఈ రంగం గురించి చెప్పాలంటే... ఎన్నికల ముందు ఓట్లకు నోట్లు ఖర్చు పెట్టి అధికారాన్ని సాధించడం, ఆ తర్వాత ఖర్చుపెట్టిన సొమ్మును అవినీతి రూపంలో సంపాదించడం. కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియ ఒక అనైతికమైన సంప్రదాయం. ఈ సంప్రదాయం నశించాలంటే నాయకులు, ప్రజలు ఇద్దరులోనూ మార్పు రావలసిన అవసరం ఉంది. ఈ రాజకీయ రంగం చుట్టూ డ్రగ్స్ మాఫియా, అనైతిక సంబంధాలు, అవినీతి,వివిధ రకాల కుంభకోణాలు ఒక వలయంలాగా ఏర్పడి వాటి దుష్ప్రభావాన్ని చూపిస్తూనే ఉంటాయి.
విద్య, వైద్య, రాజకీయ మరియు ప్రభుత్వ వ్యవస్థలను పరిపాలించే వ్యక్తుల్లో చాలామంది విద్యావంతులు, ఆర్థికంగా బలమైన వాళ్ళే. అయినా, డబ్బు మీద ఉన్న వ్యామోహంతో కోట్ల రూపాయల సంపద ఉన్నా వివిధ రకాల కుంభకోణాలలో దోషులుగా నిలబడి, ప్రజలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని, అభిమానాన్ని కోల్పోతున్నారు. కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా అక్రమ సంపాదన కోసం కీర్తి ప్రతిష్టలను, వ్యక్తిత్వాన్ని కోల్పోవడం ఉన్నతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులకూ, అత్యంత ప్రభా వంతమైన వ్యవస్థలను నడిపే పాలకులకూ ఎంత మాత్రం సమంజసం కాదు.డబ్బులు లేని పేదవాడు డబ్బుకు ఆశపడ్డా అర్థం ఉంది. కానీ, భవిష్యత్తు తరాలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తులు, ప్రజలలో కీర్తి ప్రతిష్టలు ఉన్న నాయకులు కూడా అవినీతి ఆరోపణలతో వ్యక్తిత్వాన్ని కోల్పోయి, దేశంలోనే పేరుగాంచిన జైల్లో జీవనం సాగిస్తున్నారు. ముగింపు మాటగా, వేలకోట్ల సంపద ఉన్న నాయకుడి కంటే మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకుడే ప్రజల హృదయాల్లో మరణించినా కూడా జీవించే ఉంటాడు. అవినీతి సంపద ఎంత విలువైనదైనా? దాని వలన మనిషి కోల్పోయే వ్యక్తిత్వమే కొన్ని రెట్లు విలువైనది. భవిష్యత్తులోనైనా, ప్రజాక్షేత్రంలో ప్రజలను ముందుండి నడిపే నాయకులు, సేవలను అందించే వైద్యులు, ప్రభుత్వ అధికారులు మరియు విద్యావేత్తలు అక్రమ సంపాదన కోసం ప్రయత్నించకుండా వ్యక్తిత్వాన్ని నిలుపుకొని, ప్రజలందరికీ ఆదర్శంగా ఉండి, సమాజాన్ని అన్ని విధాల అభివృద్ధి పదంలో నడిపిస్తారని ఆశిద్దాం.

# దేశాభివృద్ధికి రేడియో ప్రసారాల చేయూత

## జూలై 23...బొంబాయి రేడియో కార్యక్రమాల ప్రారంభ దినం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494




ప్రస్తుత కాలంలో ఇంటిలో ఇప్పుడు టివి ఉన్నట్లే కొంత కాలం క్రితం ప్రతి ఇంటిలో రేడియో సెట్ ఉండేది. రేడియో ద్వారానే నాడు నిత్య ప్రాపంచిక విషయాలు ప్రజలకు చేరేవి. సమయ సారిణిని క్రమంగా వివిధ కార్యక్రమాలు ప్రసారం జరిగేవి. నాడు ప్రధాన మనో రంజన సాధనాల్లో రేడియో ప్రధాన మైనది. జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైనా, 1927 జూలై 23న తొలి సారిగా బొంబాయి రేడియో స్టేషన్ ప్రారంభం అయింది.
బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. అలా 1927 జూలై 23 న బొంబాయి స్టేషన్ ప్రారంభం అయి తద్వారా ప్రసారాలు ప్రారంభం అయినాయి. తర్వాత కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది.
1898 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు.1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారీ జరిగింది.
బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభ మైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.
ఆకాశవాణి ప్రపంచములోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరు కుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగు తున్నాయి.
ఆకాశవాణి తొలి తెలుగు ప్రసారాలు 1938 జూన్ 16న ప్రారంభమయ్యాయి. ఆరోజు సాయంత్రం 5.30గంటలకు సౌరాష్ట్ర రాగంలో త్యాగరాజ స్వామి రచించిన శ్రీ గణపతిని సేవింపరాదే అనే తెలుగు కృతిని తిరువెన్నాడు సుబ్రహ్మణ్యపిళ్లై నాదస్వరంపై వాయిస్తూండగా అదే తొలి ప్రసారంగా మద్రాసు కేంద్రం ప్రారంభమైంది. ఆ రాత్రే 8.15కు భారతదేశం - రేడియో అంశంపై ఆనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రధాని సర్ కూర్మా వెంకటరెడ్డి నాయుడు తెలుగులో ప్రసంగించారు. మద్రాసు కేంద్రం తొలి తెలుగు ప్రసంగాల్లో 1938 జూన్ 18న సజీవమైన తెలుగు అనే అంశంపై గిడుగు రామమూర్తి పంతులు, జూన్ 21న మన ఇల్లు - దాని అందము చందము అనే అంశంపై కోలవెన్ను రామకోటేశ్వరరావు, జూన్ 23న రవీంద్రుని గురించి బెజవాడ గోపాలరెడ్డి 15నిమిషాల వ్యవధి గల ప్రసంగాలు చేశారు. ముద్దుకృష్ణ రాసిన అనార్కలి మద్రాసు కేంద్రం నుంచి ప్రసారమైన తొలి తెలుగు నాటకం. 1938 జూన్ 24 రాత్రి 8.30గంటలకు ఆ నాటకం ప్రసారమైంది. 1938 జూన్ 25 రాత్రి తొలిగా జానపద సంగీతం ప్రసారమైంది.
ఆకాశవాణి మద్రాసు కేంద్రం తెలుగులో తొలి ప్రసారాలు చేయగా 1948 అక్టోబరు 12న తొలి తెలుగు రేడియో స్టేషనుగా విజయవాడ కేంద్రం ప్రారంభమైంది. అదే సంవత్సరం డిసెంబరు 1 నుంచి విజయవాడ కేంద్రం ప్రసారాలు ప్రారంభించింది. 1933లో హైదారాబాద్ చిరాగ్ అలీ వీధిలో మహబూబ్ అలీ 200వాట్ల శక్తిగల రేడియోకేంద్రం స్థాపించారు. దాన్ని 1935 ఫిబ్రవరి 3న నిజాం తన అదుపులోకి తీసుకున్నారు. దక్కన్ రేడియోగా 7వ అసఫ్ జా మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నిజాము ఉర్దూ ప్రసారాలతో ప్రారంభించినా పరిమితంగా తెలుగు, కన్నడ, మరాఠీ కార్యక్రమాలుండేవి. స్టూడియో సరూర్ నగర్ నుంచి ఖైరతాబాద్ యావర్ మంజిల్ కు తరలింది. 1948 డిసెంబరు 1నాటికి 800వాట్ల శక్తితో షార్ట్ వేవ్, మీడియం వేవ్ లతో ఉన్న దక్కన్ రేడియోలో తెలుగు కార్యక్రమాలను పెంచేందుకు మాడపాటి హనుమంతరావు ప్రయత్నించి సఫలీకృతులయ్యారు.

1950లో దక్కన్ రేడియో కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆలిండియా రేడియో హైదారాబాద్ కేంద్రంగా మార్చింది. ఇటీవలి కాలంలో టీవీ ఛానెళ్ల ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ ఎఫ్ ఎమ్ రేడియో చానెళ్లు అన్ని వర్గాల వారికీ శ్రవణానందాన్ని కలిగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆకాశవాణి ప్రసార కేంద్రాలు అనంతపురము, కడప, విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు, తిరుపతి, మార్కాపురంబీ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు, కొత్తగూడెం, నిజామాబాదు, వరంగల్లు , ఆదిలాబాదు తదితరాలు పని చేస్తున్నాయి.

## కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు బైఠాయించి నిరసన



జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు): జగిత్యాల ఆశ వర్కర్ల సమ్మె 15వ రోజుకు సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలతో పాటు ఆరోగ్య శాఖ కమిషన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిక్సడ్ వేతనం, రిటైర్మెంట్ బేనిఫిట్స్ కల్పించాలని కోరారు.

## దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు మరమ్మతు చేయించాలి

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**



జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో ఇటీవల కాలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు పలు వార్డుల్లో దెబ్బ తిన్న రోడ్లను, డ్రైనేజీలను మరమ్మతు చేయించాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి వర్షం నీరు నిల్వ ఉన్న ప్రాంతం, దెబ్బతిన్న డ్రైనేజీలను భారీ వృక్షాలు కూలిన ప్రాంతం ను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**బైపాస్ రోడ్డు పై ఉన్న ప్రమాదకరమైన చెట్లను తొలగించాలి**

జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు పై రోడ్డు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్న దృష్ట్యా సెంట్రల్ లైటింగ్ మధ్యలో ఉన్న చెట్లను, ధర్మపురి రోడ్డు ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరమైన చెట్లు తొలగించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు భారీ వృక్షాలు, చెట్లు విద్యుత్ స్తంభాలపై పడి నేలకొరిగాయి వాటిని వెంటనే మరమ్మతు పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ పద్మ సింగారావు విద్యుత్ అధికారులు శానిటేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాన్ని బాధ్యత తో చేయండి

**నూతన ప్రిన్సిపల్ లచ్చయ్యను సన్మానించిన అంబాల ప్రభాకర్**



జమ్మికుంట జూలై 22 (ప్రజామంటలు): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల / కళాశాల రుక్మాపూర్ నుండీ ఇటీవల బదిలీపై సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల జమ్మికుంటకు వచ్చిన ప్రిన్సిపల్ లచ్చయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి , పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాలు నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందమైన భోజనం, వైద్య సౌకర్యాలు, సదుపాయాలు , విద్యార్థుల క్రమశిక్షణ అందక వారి తల్లిదద్రులకు అష్ట కష్టాలు పడ్డారని తెలుపుతూ, అనేక అంశాలపై గంటపాటు సుదీర్ఘంగా చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో సైనిక్ స్కూల్ రుక్మాపూర్ లో ప్రిన్సిపల్ గా చేసిన అపార అనుభవాన్ని విద్యార్థులకు అందించి ఆకాశమే హద్దుగా క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాన్ని పెంపొందిస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దాలని విద్యారుల తల్లిదండ్రుల కళలను సాకారం చేసే విదంగా చేయాలని కోరారు. విద్యార్థులు ప్రహరీ గోడ నుండి పారిపోతున్నారని తమ దృష్టికి ప్రిన్సిపల్ తీసుక రాగ వెంటనే స్కూల్ / కాలేజీ భవన యజమాని ప్రతాపరెడ్డిని తక్షణమే పిలిపించి పెన్సింగ్ వేయాలని విజ్ఞప్తి చేయగా తక్షణమే సానుకూలంగా స్పందించి విద్యార్థులకు కావలసినవన్నీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ. జి. పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మదు, జిల్లా నాయకులు కుమ్మరి రమేష్, దాసారపు శ్రీనివాస్, ఎలాగందుల రత్నాకర్, వాసాల కుమార్, పిఈటీ లు సుమన్, రాజేందర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినం వేడుకలు



చిగురుమామిడి జూలై 22 (ప్రజామంటలు): బీఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ ...ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రదాత విజనరీ లీడర్ మాకు ఎల్ల వేళలా రాజకీయంగా సలహాలు సూచనలు చేస్తూ యువతకు మార్గదర్శకులుగా నిలుస్తున్న మా బోయినపల్లి వినోద్ కుమార్ అన్న జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా లోని శాతవాహన యూనివర్సిటీలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వినోద్ కుమార్ లాంటి మేధావి తెలంగాణకు అవసరమని రాబోయే రోజుల్లో గొప్ప పదవులు చేపట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్ బీఆర్ఎస్వి నాయకులు సతీష్, మోదుంపల్లి సాయి, షోహైల్,సాదిక్, అన్వేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఉంటే గ్రీన్ సెల్ ద్వారా తెలుసుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు): కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన రుణ మాఫీ కార్యక్రమంలో, పాల్గొన్న కలెక్టర్ బి. సత్య ప్రసాద్. కలెక్టర్ మాట్లాడుతూ.... రైతులకు 2 రోజుల క్రితం రుణమాఫీ కావడం జరిగిందని,ప్రతి ఒక్క రైతు కుటుంబంలో రైతు రుణాలు ఫస్ట్ పేజ్ లో బాగా ఒక లక్ష వరకు రుణమాఫీ కావడం జరిగింది అని తెలిపారు. జగిత్యాల జిల్లాకు 39,000 వేల 523 మందికి బెన్ఫిషర్లు ఉన్నారని వారందరికీ 200, వందల 7 కోట్లు వారి ఖాతాలో జమ కావడం జరిగిందని, అలాగే ఆగస్టు 15 తేదీలో ప్రతి ఒక్క రైతుకు కచ్చితంగా రెండు లక్షల లోపు రుణమాఫీ అవుతుందని తెలిపారు. వైట్ రేషన్ కార్డు ప్రామాణికం కాదని ఒకటి రెండు బ్యాంకులో ఇండియన్ బ్యాంకు అయినా కంప్లైంట్స్ రావడం జరిగిందని రైతు రుణమాఫీ సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టర్ ఆఫీసులో గ్రీన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. అలాగే మండలంలో కూడా గ్రీన్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 30 కంప్లైంట్ గ్రీన్ సెల్ ద్వారా రావడం జరిగింది. అని అన్నారు, కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్టిఫికెట్ కూడా ఇవ్వాలని 20 కాంప్లెక్స్ రావడం జరిగింది అని, అది ప్రామాణికం కాదు అని అన్నారు. ఆధార్ కార్డు మరియు బ్యాంకు వివరాలు పాస్ బుక్ వివరాలు తప్పుగా ఉన్న పేర్లు మిస్ మ్యాచ్ అవ్వడం వల్ల కొంత మంది రైతులు ఆందోళన చేస్తున్నారు ని వారు ఎటువంటి ఇబ్బంది అవసరం లేదని వారికి బ్యాంక్ వివరాల ఆధారంగా కాండేట్ ఒక్కరూ ఐతే ఇబ్బంది ఏమి ఉండదని తెలిపారు. అలాగే పట్టాదారు పాస్ బుక్ లేదు అన్నవారు ఎమ్మార్వో ఆఫీస్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ అధికారి వాణి, డిపిఆర్ఓ, లక్ష్మణ్ కుమార్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు: 37

**ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి,రాంబాబు, (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్ లో నేషనల్ ఫ్లాగ్ డే ఉత్సవాలు

**చిన్నారులచే నేషనల్ ఫ్లాగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ గెలుపొందిన విద్యార్థులకు సాహితి ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో షీల్డ్ ల పంపిణీ**



జమ్మికుంట జులై 22 (ప్రజామంటలు): జులై 22న జాతీయ పతాక దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ పాఠశాలలో జాతీయ పతాక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటగా జాతీయ పథక సృష్టికర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం చిన్నారులచే నేషనల్ ఫ్లాగ్ డ్రాయింగ్ కంపిటేషన్ నిర్వహించే గెలుపొందిన విద్యార్థులకు సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ చేతుల మీదుగా పిల్లలకు షీల్డ్ లను బహూకరించారు. మొదటి బహుమతి విష్ణువర్ధన్, రెండవ బహుమతి ప్రణయ్, మూడవ బహుమతి శ్రీమన్ లు గెలుపొందారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్యానల్ అడ్వకేట్ గా కాజిపేట స్రవంతి



మెట్ పల్లి జూలై 22 (ప్రజామంటలు): మెట్ పల్లి పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్యానల్ అడ్వకేట్ గా మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యురాలు, లేడి రిప్రెజెంటేటివ్ కాజీపేట స్రవంతి నియామకం అయ్యారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని వరంగల్ బ్యాంక్ రీజియన్ అధికారుల నుండి సోమవారం ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ా%. బ్యాంకు కి బ్యాంక్ ఖాతాతదారుల మధ్య తలెత్తినా న్యాయపరమైన సమస్యల్ని పరిష్కరించడలో పారదర్శకంగా కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకం సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓబీసీ లకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలనితహసిల్దారు కి వినతి పత్రం అందజేత



చిదురుమామిడి జూలై 22 (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటికీ 8 నెలలు అవుతోంది. అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే సామెత లాగా ఉంది రేవంత్ రెడ్డి పాలన. ఓబీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండు చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దాస్ సతీష్ ఆద్వర్యంలో చిగురుమామిడి మండల ఎమ్ ఆర్ వో కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ తో కలిసి గార్దస్ సతీష్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు.. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు. కావున పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మీ ద్వారా ప్రభుత్వము దృష్టికి తీసుకురావడం జరుగుతూంది.ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు పడాల శ్రీనివాస్, ఓబీసీ మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్,రాజయ్య,కొలిపాక నర్సయ్య తదితురులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారము జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.





## ఆర్టీసీ డ్రైవర్ మనోహర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

చిగురుమామిడి జూలై 22 (ప్రజామంటలు): కరీంనగర్ వన్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్న చిట్యాల మనోహర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో సోమవారం గునుకులపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అరకాలపల్లి లో మృతుని కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి పరామర్శించారు. మనోహర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... మనోహర్ రెడ్డి ఆర్టీసీ డ్రైవర్ గా వృత్తిపట్ల ఎంతో నిబద్దతతో పని చేస్తూ డ్రైవర్ గా తన డ్యూటీని సక్రమంగా నిర్వహించేవాడని,ఉద్యోగ రీత్యా ఉమ్మడి జిల్లాల్లో ఏ డిపో కు ట్రాన్స్ఫర్ చేసినా పనిచేసిన చోట మంచి గుర్తింపు తెచ్చుకునే వాడని, ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చేర్చే వాడని, ఆర్టీసీకి కూడా నష్టం కలగకుండా చూస్తూ తన వృత్తిని ఎంతో నైపుణ్యతతో,నమ్మకంతో చేసేవాడని అలాంటి వ్యక్తి అదే ఆర్టీసీ డిపోలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ప్రాణాలు పోగొట్టుకోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణం వారి కుటుంబానికి ఎంతో తీరనిలోటని ఆయన కుటుంబాన్ని ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని, సంస్థ నుండి ఆయనకు రావలసిన అన్ని రకాల బెన్ ఫిట్స్ అందించేందుకు ఆర్టీసీ సంస్థతో, మాట్లాడుతానని తెలిపారు. మనోహర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు గునుకుల మధు సుధన్ రెడ్డి కూన పోశయ్య, ముత్యం చంద్రయ్య, మోహన్, ఎల్లయ్య, రాము రెడ్డి, బాల్ రెడ్డి, మల్లవ్వ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జూలై 22 (ప్రజామంటలు): జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యశ్వంతాపురం గ్రామం, జనగామ మండలానికి చెందిన బొట్ల కిష్టయ్య, జనగామ రెవెన్యూ శాఖకు సంబంధించి తన పది గుంటల భూమి మీద పాసు పుస్తకాలు ఇప్పించుట కొరకు దరఖాస్తు చేసుకున్నారు. కొన్నె గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన కమల, సిద్ధమ్మ, సుగుణ, పద్మ, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ భూమి మ్యుటేషన్, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసియున్నారు. బొత్తలబర్రె గ్రామం, తరిగొప్పుల మండలానికి చెందిన భూక్య శ్రీనివాస్, తమ తాత పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని సర్వే చేయించి, తన పేరు మీద పట్టా పాసు పుస్తకం మంజూరుకు జనగామ తహసిల్దార్ కు అర్జీ ద్వారా కోరారు. చీటకోడూరు గ్రామం, జనగామ మండలానికి చెందిన అనంతోజు శశిధర్, రెవెన్యూ శాఖకు సంబంధించిన తమ 24 గుంటల భూమిని పట్టా చేయుట గురించి వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ కుంట, జనగామకు చెందిన కె. ఉమారాణి, మున్సిపాలిటీ 2వ వార్డులోని దుర్గ నగర్ పరిధిలో కరెంట్ పోల్స్ లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నందున రెండు కరెంట్ పోల్స్ వేయించి, వీధి దీపాలు వేయించుటకు అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (54) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన రికార్డులతో పాటు సమర్పించాలని, రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, అలాగే మిగిలిన ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, సక్సెషన్, మ్యుటేషన్ కు చెందిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓలు కొమురయ్య, వెంకన్న, డిఆర్డిఓ మొగులప్ప, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి జూలై 24న శ్రీ మదేలేశ్వర స్వామి, శ్రీ వీరమ్మ బోనాల మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక ను అందజేసిన జగిత్యాల రజక సంఘం సభ్యులు

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జూలై 22 (ప్రజామంటలు):
రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... సీఎం ప్రజావాణికి సంబంధించిన మిగిలిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, వేగవంతం చేసి, త్వరగా పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన ఇన్వెంటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ కు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని శాఖల కార్యాలయాల్లో పరిశుభ్రతా చర్యలు పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. అలాగే అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు సరైన విధంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రుణ మాఫీకి సంబంధించి సంబంధిత బ్యాంకులను అధికారులు సందర్శించి, రైతుల రుణాలు, వారి ఖాతాల్లోకి డబ్బులు జమ, వంటి వాటిని పర్యవేక్షించాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి బుధవారం అంగన్వాడీల తనిఖీ, ప్రతి గురువారం పాఠశాలల పరిశీలన సరైన విధంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ పథకాలను కూడా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఎడిట్ ఆప్షన్ ద్వారా తమ వివరాలను లబ్ధిదారులు సరిదిద్దుకోవాలని, అందుకోసం కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అందుబాటులోకి తీసుకొచ్చామని, లబ్ధిదారులు ఈ సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను కించపరిచే విదంగా మాట్లాడిన ఐఏఎస్ అధికారిణి పై చర్య తీసుకోవాలి

జనగామ జూలై 22 (ప్రజామంటలు):
వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ అధికారినిపై చర్య తీసుకోవాలని, 2016 ఆర్ పి డబ్ల్యు.డి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం అవివేకానికి నిదర్శనం.కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదు. వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్ అధికారినీ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలి.ఈ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమె పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. ఆమె ప్రకటన వికలాంగుల హక్కుల చట్టం, 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన సమానత్వం, వివక్ష కు వ్యతిరేకంగా ఉంది.వృత్తిలో విజయం సాధించిన వైకల్యాలున్న అనేక మంది సర్జన్లు ఉన్నారు. వారిలో ఒకరు ముంబైకి చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్ సురేష్ అద్వానీ అని కమిటీ పేర్కొంది.ఈ కార్యక్రమంలో అరగొండ మల్లేష్, శ్రీనివాస్, రమేష్,మల్లేష్,రాజు, అనిల్,కనకరాజు, కనకయ్య పాల్గొన్నారు.






జనగామ జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస రావు కరీంనగర్ జిల్లా నుంచి జనగామ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేత

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



భీమదేవరపల్లి జూలై 22 (ప్రజామంటలు):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి రమేష్ (45) బైక్ అదుపుతప్పి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హసన్ పర్తి మండలంలోని ఎస్ ఆర్ యూనివర్సిటీలో దాదాపు 18 నెలలుగా సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. ఉద్యోగ నిమిత్తం ఇంటి వద్ద పని ఉండడంతో తిరిగి వస్తుండగా ఇంద్రనగర్ దాటిన తర్వాత కొత్తపల్లి శివారులో టీ స్టాల్ దగ్గర మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు):
ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్–2024 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజా ఉపయోగకరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టర్ సమా వేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి 6వ ఎడిషన్ – ఇంటింటా ఇన్నోవేటర్–2024 కార్యక్రమం పైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడం జరుగుతుందని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులు రూపొందించిన అన్ని వర్గాల ఆవిష్కర్తల నుండి ఆవిష్కరణలను స్వీకరించడం జరుగుతుందని, గొప్ప ఆవిష్కరణలను ఎంపిక చేసి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంబంధిత ఆవిష్కర్తలకు అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఆవిష్కర్తలు దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 పంపించవచ్చని, దరఖాస్తులో ఆవిష్కర్త పేరు, వయసు, ఫోటో, వృత్తి, చిరునామా, ఆవిష్కరణ పేరు, 100 పదాలతో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ సంబంధిత హై రిజల్యూషన్ కలిగిన 4 ఫోటోలు, ఆవిష్కరణ విధులను ప్రదర్శించే 2 వీడియోలు ఆగస్టు 3 తేదీలోగా పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ కుమార్ , జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సైన్స్ అధికారి రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నారాయణ ,బి సి వెల్ఫేర్ అధికారి సాయిబాబా, మైనారిటీ అధికారి చిత్రు, ఈడి ఏం మమత, జిల్లా ఇన్నొవేషన్ కొ–ఆర్డినెట్వర్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

ఎల్కతుర్తి జూలై 22 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల నాయకులు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ.... ప్రజల క్షేమం కోసం అనుక్షణం పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలఖ పత్ర పోషించి నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకుడు వినోద్ కుమార్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతురి శంకర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్రావు వెంకటేష్ యాదవ్ జంగం రాజు శ్రీనివాస్ కొమురయ్య సాంబమూర్తి రాజకుమార్ బొల్లా శ్రీను సుమన్ మదర్ ప్రహ్లాద్ సాంబరాజు ఆర్కె తదితరులు పాల్గొన్నారు.





## సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్

రాయికల్ జూలై 22 (ప్రజామంటలు):
మండల శ్రీరామ్ నగర్ కి చెందిన ఏ.లక్ష్మణ్ కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 25,500 వేల చెక్కును,వీరాపూర్ గ్రామానికి చెందిన ఎస్.రాజవ్వా కి 11 వెలు, ఎన్. అఖిల్ కుమార్ కి మంజూరైన 11 వెలు,అల్లి పూర్ గ్రామానికి చెందిన డి. దుబ్బ రాజు కి మంజూరైన 5 వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నక్కల రవీందర్ రెడ్డి, దుమాల రాజ్ కుమార్, కత్రోజ్ గిరి, శరత్ రావు, జంగిలి శశి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ లు కావాలి



జనగామ జూలై 22 (ప్రజామంటలు): చదువుతో నిమిత్తం లేకుండా తమ ఆలోచనలకు పదును పెట్టి నూతన అవిష్కర్తలు కావాలని జిల్లా ఇన్నోవేటర్ కో ఆర్డినేటర్ కల్యాణి కోరారు. సోమవారం జనగామ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ....ఇన్నోవేటర్ కార్యక్రమాలకు చదువు కు వయసుకు సంబంధం లేదని సరికొత్త ఆలోచనలతో నూతన వరవడికి శ్రీకారం చుట్టాలన్నారు. ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత నిగూఢంగా దాగి ఉంటుందని దానిని వెలికి తీసేందుకే ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాలు రూపొందిం చేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు జరిగిందన్నారు. ఇన్నోవేటర్ కార్యక్రమాలను అద్భుతంగా చేపట్టిన వారిని గుర్తించి ఆగస్టు 15వ తేదీ న అభినందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో తలెత్తిన సమస్యలపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు వినతి

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి

జమ్మికుంట జూలై 22 (ప్రజామంటలు):
గత మూడు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఏడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో నియోజకవర్గంలో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయి అని వాటిని వెంటనే పరిష్కరించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీణవంక మండలం మామిడాలపల్లి ఆమ్లెట్ గ్రామమైన గొల్లపల్లిలోని బ్రిడ్జ్ పూర్తిగా పాడైపోయిందని, దీంతో రాకపోకలు కూడా నిలిచిపోయాయని వెంటనే దాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని కోరారు. మాచన పెల్లి గ్రామంలో ఊరుకుంట చెరువు తెగిపోయే ప్రమాదం ఉందని, చెరువు అవతల 1000 ఎకరాల భూమి ఉంటుందని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే పెద్ద పాపాయిపల్లి ఎల్లమ్మ చెరువు, చెల్పూర్ చిన్న చెరువులను సైతం నీరు ఎక్కువ పోతుందని కట్టతెగే ప్రమాదం ఉందని వెంటనే వీటన్నిటి పనులు పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. హుజురాబాద్ లోని బూడిద జంగాల కాలనీతో పాటు నియోజకవర్గంలోని చాలా కాలనీ వాసుల ఇండ్లలోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే వర్షాకాలంలో ఏర్పడే సీజనల్ వ్యాధుల పట్ల కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన సిబ్బందితో అన్ని రకాల సదుపాయాలతో పాటు రోగాలకు సరిపడే మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.



## గాంధీ సూపరింటెండెంట్ రాజారావు బదిలీ

### పేషంట్లకు మీరు చేసిన సేవలు వెలకట్టలేనివి

### గాంధీ ఆసుపత్రి వైద్య సిబ్బందికి వీడ్కోలు





సికింద్రాబాద్ జూలై 22 (ప్రజామంటలు):
కరోనా పాండమిక్ లో తమ ప్రాణాలకు ఎదురొడ్డి, వేలాది మంది కరోనా పేషంట్లను కాపాడిన గాంధీ వైద్యులు, సిబ్బంది సేవలు చరిత్రలో నిలిచిపోతాయని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.రమేశ్ రెడ్డి, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.రాజారావు లు కొనియాడారు. బదిలీ పై వెళుతున్న గాంధీ వైద్యులు, సిబ్బంది ని సోమవారం గాంధీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసపత్రాన్ని అందచేశారు.

గాంధీ సూపరింటెండెంట్ రాజారావు బదిలీ:
గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు బదిలీ అయ్యారు. యాదాద్రి భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా మంగళవారం ఛార్జ్ తీసుకోనున్నారు. రాజారావు స్థానంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రాజకుమారి రానున్నారు. కరోనా పాండమిక్ లో సూపరింటెండెంట్ గా అందించిన సేవలు అప్పట్లో దేశ వ్యాప్తంగా ఆయనకు ప్రశంసలు లభించాయి నాలుగేండ్లుగా సూపరింటెండెంట్ గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ రాజారావు సోమవారం సాయంత్రం గాంధీ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఆసుపత్రి సిబ్బంది డా. రాజారావును ఘనంగా సత్కరించి, వీడ్కోలు చెప్పారు.

## వైద్య ఆరోగ్యశాఖ బదిలీలపై ఆరోపణలు నిరాధారం ఏఐటీయూసీ రాష్ట్ర నేతలు

సికింద్రాబాద్ జూలై 22 (ప్రజామంటలు):
ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల బదిలీలపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 3194 రాష్ట్ర సంఘం తీవ్రంగా ఖండించింది. సోమవారం యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ మాట్లాడుతూ.... గుర్తింపు సంఘంగా అన్ని సంఘాల్లో యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో గెలుపొంది నేటికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్నది అన్నారు. గుర్తింపు సంఘం పేరుతో బదిలీలలో యూనియన్ ఆఫీస్ సభ్యులు పేరుతో 300 మందికి పత్రాలు ఇచ్చి డబ్బులు వసూలు చేసినట్టు వచ్చిన ఆరోపణలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని నిరాధారమైన ఆరోపణలని వారు ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా తమ సంఘానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తెలంగాణ వైద్య ప్రజారోగ్య సంఘం అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఇటు సంఘాన్ని అటు ప్రభుత్వాన్ని బదనామ్ చేస్తున్నాడని అన్నారు. అతను గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ అనుబంధ సంఘంగా కొనసాగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఐ ఎన్ టి యు సి ముసుగులో యూనియన్ స్థాపించి ఊసరవెల్లిలా రంగులు మారుతున్నాడని అన్నారు. ఎప్పటినుండో బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ ఒక మంచి ఉద్దేశంతో బదిలీల జీవోను విడుదల చేసి బదిలీలు సజావుగా సాగేందుకు అధికారులు పాటుపడుతుంటే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసి ప్రభుత్వాన్ని అధికారులను బదనాం చేసేందుకు సాయి రెడ్డి పాల్పడుతున్నాడని వారు ఆరోపించారు. తమ సంఘంపై చేసిన నిరాధారమైన ఆరోపణలు రుజువు చేయకపోతే అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి భోగ ప్రకాష్ రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీ గోవిందరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామేశ్వరి రామలక్ష్మి జ్ఞానేశ్వర్ దేవిక, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు నటరాజన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుండయ్య ఇతర రాష్ట్ర నాయకులు భూమన్న, బాబూలాల్ భాస్కర్ ఆంజనేయులు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# ప్లకార్డులతో అసెంబ్లీలోకి ప్రవేశించే యత్నం

## జగన్‌ను అడ్డుకున్న పోలీసులు - పోలీసులపై వేలెత్తి చూపుతూ జగన్ ఆగ్రహం





**అమరావతి,జూలై 22 (ప్రజామంటలు):** ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైకాపా ఎమ్మెల్యేలు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశాలకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు నలుపు కండువాలతో వస్తుండగా.. లోపలికి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై వైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జగన్ అభ్యంతరం తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శించవద్దని చెప్పడంపై మండిపడ్డారు. పేపర్లు గుంజుకుని చింపేసే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని వ్యాఖ్యానించారు. పోలీసులపై వేలు చూపుతూ హెచ్చరించారు.పోలీసు అధికారి మధుసూదనరావును ఉద్దేశిస్తూ మధుసూదనరావు.. గుర్తు పెట్టుకో.. ఎల్లకాలం ఇలాగే ఉండదని హెచ్చరించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. నీ టోపీపై ఉన్న సింహాలకు అర్థమేంటో తెలుసా? అధికారంలో ఉన్నవారికి సెల్యూట్ కొట్టడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మీరున్నారు‘ అని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పోలీసులు, వైకాపా ఎమ్మెల్యేల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మారే సూచనలు అసలు కనిపించడమే లేదు. చివరకు పోలీసులతో కూడా గొడవ పడుతున్నారు. అసెంబ్లీ లోపలికి వైఎస్ జగన్ కారును అనుమతించేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ఎమ్మెల్యేలు అసెంబ్లీ 4 వ నంబరు గేటు బయట దిగి లోపలికి వెళ్లేలా నిబంధనలు ఉన్నాయి. ప్రతిపక్ష హోదా లేకున్నా అసెంబ్లీ లోపలికి జగన్ వాహనం తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది. వైసీపీ శాసన సభపక్ష విన్నపం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వం ఇంతటి బంపరాఫర్ ఇచ్చినా కూడా పోలీసులతో తనను మెయిన్ గేటు నుంచి అసెంబ్లీలోకి వెళ్లనివ్వాలని జగన్ వాగ్వాదానికి దిగారు. తనను అసెంబ్లీ మెయిన్ గేటు నుంచి వెళ్లనివ్వాలని జగన్ డిమాండ్ చేశారు. అయితే గవర్నర్ వస్తున్నారని అందువలన వేరే గేట్ నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో గొడవకు దిగారు. శాసన సభ గేట్ వద్ద బైటాయించి నిరసన వ్యక్తం చేయాలని జగన్ సూచించారు. ఆపై పోలీసులు డౌన్ డౌన్ అంటూ గేటు వద్ద వైఎస్ జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు ఓవర్ యాక్షన్ చేశారు. ఇదే సమయంలో గవర్నర్ కాన్వాయ్ రావడంతో వేరే గేట్ నుంచి జగన్ బృందం లోపలకు వెళ్లనివ్వలేదు. చివరకు చేసేది లేక వేరే గేట్ నుంచి జగన్ బృందం లోపలకి వెళ్లింది.విధుల్లో ఉన్న పోలీసులపై వైఎస్ జగన్ అనుచితంగా ప్రవర్తించడంపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. రోజులు ఇలాగే ఉండవంటూ బహిరంగంగా పోలీసులను జగన్ బెదిరించారు. ప్ల కార్డులు, నల్ల కండవాలతో అసెంబ్లీకి వస్తున్న జగన్ ని పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డ్స్, నల్ల కండవాలు తొలగించాలని పోలీసులకు ఎవరు ఇచ్చారు అధికారం అంటూ జగన్ ÷ర్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే పోలీసులకు జగన్‌కు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై జగన్ మండిపడ్డారు.

# లోకేశ్‌తో మంత్రి సత్యకుమార్ భేటీ

### ఎన్డీఏ కూటమిలో చేరికలపై కలిసే నిర్ణయం

### ఇరు నేతల మధ్య ఆసక్తికర చర్చ



**అమరావతి,జూలై 22 (ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లోని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఛాంబర్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, ఆయనకు మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. అసెంబ్లీ సమావేశాల అనంతరం మొదటగా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌తో సహా బీజేపీ ఎమ్మెల్యేలు లోకేశ్ ఛాంబర్‌కి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించారు. చాలా మంది వైసీపీ నేతలు తమ పార్టీ వైపు చూస్తున్నారని లోకేశ్‌కు బీజేపీ నేతలు చెప్పారు. అయినా తాము ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవట్లేదని వెల్లడించారు. ఎన్డీయే కూటమిలో చేరికలపై కూటమి పక్షాల నేతలు కలిసి కూర్చొని మాట్లాడుకుంటే మంచిదని బీజేపీ ఎమ్మెల్యేలు లోకేశ్‌కు చెప్పారు. ఈ ప్రతిపాదనపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదే సరైన పద్ధతి అని దాన్ని వల్ల కూటమిలోని పార్టీల మధ్య ఎలాంటి భేదాభి ప్రాయాలు రాకుండా ఉంటాయని లోకేశ్ వారికి చెప్పారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా నుంచి వైసీపీ నేత తోట త్రిమూర్తులు బీజేపీలో చేరుతున్నారా లేదా అనే అంశం చర్చకు వచ్చింది. పార్టీలో ఆయన చేరికపై వస్తున్న ఊహాగానాలపై మంత్రి సత్యకుమార్‌ను అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. దీనికి సంబంధించి అలాంటి నిర్ణయం పార్టీలో ఇంకా చర్చకు రాలేదంటూ మంత్రి సత్యకుమార్ సమాధానం ఇచ్చారు.

# వణికిస్తున్న వరద



కృష్ణా, గోదావరులు పొంగుతున్నాయి. ప్రధానంగా గోదావరికి వరద పోటెత్తుతోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత మూడు రోజులుగా ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుల నుంచి వరద వచ్చి చేరుతోంది. తెలంగాణలోని గోదావరి పరీవాహకం లోనూ భారీ వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని, ముర్రేడు, కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ-అన్నారం బ్యారేజీల మధ్య వాగుల నుంచి పెద్దఎత్తున వరద వచ్చి గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో ప్రవాహం పెరుగుతోంది. మేడిగడ్డ వద్ద 5.52 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. అన్నారం బ్యారేజీకి 16,850 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో 66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇంద్రావతి కలిసిన అనంతరం సమ్మక్క బ్యారేజీ వద్ద 8.23 లక్షల క్యూసెక్కులు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ఆనకట్ట వద్ద 9.01 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి(43 అడుగులు)ని నది దాటింది. నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గక పోవడంతో మరికొంత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శ్రీరామసాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి 18,518 క్యూసెక్కుల వరద చేరుతోంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి జలాశయంలో ఆదివారం ఉదయం నాలుగు వరద గేట్లు ఎత్తారు. మధ్యాహ్నానికి వరద తగ్గడంతో ఒక గేటు మూసేసి మూడు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు. కృష్ణా నదిలో ఎగువన వరద పెరుగుతోంది. కర్ణాటకలో ఆలమట్టి, నారాయణపూర్ జలాశయాల కింద అప్రమత్తత ప్రకటించారు. ఆదివారం సాయంత్రానికి ఎగువ నుంచి భారీ ప్రవాహాలు వస్తుండటంతో ఆలమట్టి నుంచి దిగువకు 1.50 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలను ప్రారంభించారు. ఇది మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కర్ణాటక జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. నారాయణపూర్ నుంచి 25 గేట్లు తెరిచి 1.45 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో జూరాలకు వరద పెరిగింది. ప్రాజెక్టు 22 గేట్లను తెరిచారు. శ్రీశైలం జలాశయం వద్ద 96 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది పరీవాహకంలోని లోతట్టు ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని పరీవాహక జిల్లాల కలెక్టర్లను రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వరద పరిస్థితులపై ఆదివారం హైదరాబాద్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నదులు, వాగుల ప్రవాహాలతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి.. సమన్వయం చేయాలని కోరారు. రెస్క్యూ బృందాలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాల సాయాన్ని తీసుకోవాలని సూచించారు.

**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం**

రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అనేకప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది.పంటలు నీటమునిగాయి. భారీ వర్షాలకు గోదావరి, కృష్ణా నదుల పరీవాహకాల్లోని ప్రాజెక్టులకు ప్రవాహం పెరిగింది. వరద పరిస్థితులపై రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో 14 సెం.మీ. వర్షం కురిసింది. గోదావరి ఉగ్రరూపం దాల్చి.. భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చింది. దీంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఈ సీజన్‌లో తొలిసారిగా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పశువుల కాపరి పంతంగి లక్ష్మయ్య(55) ఆదివారం భారీ వర్షానికి తడిసి.. చలి తీవ్రతకు మృతి చెందారని స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం బొప్పరికుంటకు చెందిన టేకం లక్ష్మణ్(22) గంగాపూర్ సమీపంలోని వంకతుమ్మ వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం దాటుతున్న సమయంలో నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యారు. మరోవైపు వర్షంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. పలుచోట్ల ములుగు జిల్లా వాజేడు మండలంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై గోదావరి వరదసోమ, మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా సోమవారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఒడిశా-ఛత్తీస్‌గఢ్ మధ్య అల్పపీడనం కేంద్రీకృతమైందని వెల్లడించింది.మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు చిన్న చిన్న వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చర్ల మండలంలో ఈత వాగు ప్రవాహంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లిలకు మండల కేంద్రమైన చర్లతో సంబంధాలు తెగిపోయాయి. ఇదే జిల్లా దుమ్ముగూడెం మండలంలో సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లే ప్రధాన రహదారిపై చట్టి వద్ద వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని జాతీయ రహదారిపై గోదావరి వరద పోటుతో నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. వాహనదారులను పోలీసులు అనుమతించడం లేదు. ప్రభుత్వ ఆదేశాలతో వాగుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ప్రవాహాలను దాటనివ్వడం లేదు. భద్రాచలం నుంచి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరుకు వెళ్లే ప్రధాన రహదారిపై వరద పోటెత్తడంతో ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ములుగు జిల్లాలో దాదాపు 20 గ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వాజేడు మండలం టేకుపల్లి వద్ద 163వ జాతీయ రహదారిపైకి గోదావరి వరద వచ్చి చేరడంతో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద సాయంత్రం 5 గంటల వరకు గోదావరి 15.83 మీటర్లతో ప్రవహిస్తోంది. ఏటూరునాగారం మండలంలో గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరలో ఉంది. పేరూరు-చంద్రుపట్ల గ్రామాల మధ్య మరివాగు, వాజేడు-గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్య కొంగాల వాగు ఉప్పొంగుతున్నాయి. కలిపాక, సీతారాంపురం, ముత్తారం పరిధిలోని వాగుల్లో భారీగా వరదతో ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జంపన్న వాగుకు వరద పోటెత్తుతోంది. భూపాలపల్లి జిల్లాలో వరదల కారణంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గోరికొత్తపల్లి మండలం సుల్తాన్‌పూర్ సమీపంలోని వాగుపై నిర్మిస్తున్న వంతెన బైపాస్ రోడ్డు వరద ధాటికి కొట్టుకుపోయింది. టేకుమట్ల మండలంలోని మానేరు, చలివాగు పొంగుతుండడంతో సమీపంలోని గ్రామాలతో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు రవాణా స్తంభించింది. మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గూడూరు, బయ్యారం మండలాల్లో వాగులు పొంగుతుండడంతో 5 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని కొత్తవాడ(పద్మశాలి) కాలనీ వరదతో ముంపునకు గురైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని పెన్‌గంగా నది జోరుగా ప్రవహిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాల, పొచ్చర జలపాతాలు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో పర్యాటకుల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. సింగరేణి బొగ్గు గనుల్లో.. ప్రధానంగా ఉపరితల గనుల్లో ఉత్పత్తికి ఆటంకం కలిగింది. సాధారణ రోజుల్లో సింగరేణి 2.1 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. గత మూడు రోజులుగా రోజువారీ ఉత్పత్తి 90 వేల టన్నులు సాధించడం గగనంగా మారింది.

## భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతం

భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ఉరుకులు పెడుతున్నది. సోమవారం ఉదయం 46.80 అడుగులకు చేరింది. మరో రెండు అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఆదివారం రాత్రి భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం 44 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసిన విషయం తెలిసిందే. అయితే ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది. సోమవారం నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదారమ్మ మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మీటర్లు కాగా, ప్రస్తుతం 15.130 మీటర్లు వుంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రతగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.భద్రాద్రి జిల్లాలో ఉన్న రెండు ప్రాజెక్టులకు వరద నీరు చేరింది. కిన్నెరసానిలో 16 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదలిపెట్టారు. 407 అడుగుల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 403.30 అడుగులు నీటిమట్టం ఉంది. సాయంత్రానికి ఆరు గేట్లు ఎత్తివేశారు. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లను ఎత్తి 92,121 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. గోదావరి వరద ప్రభావం వల్ల అక్కడ ఈతవాగు పొంగడంతో గుంపల్లి చర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పర్ణశాలలో సీతవాగు పొంగి ప్రవహిస్తోంది. దుమ్ముగూడెం మండలంలో గుబ్బలమంగి ప్రాజెక్టులో భారీగా వరదనీరు చేరడంతో సున్నంబట్టి, కాశీనగరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో అధికారులు అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.భద్రాచలం వద్ద గోదావరి వరద 73 అడుగుల స్థాయిని తాకితే పరీవాహక ప్రాంతాల్లో 109 గ్రామాలు, భద్రాచలం పట్టణం ముంపునకు గురవుతాయని నీటిపారుదలశాఖ ప్రకటించింది. 48 అడుగుల స్థాయి నుంచే పలు గ్రామాలకు ముప్పు మొదలవుతుందని సూచించింది. 48 అడుగుల స్థాయి నుంచే పలు గ్రామాలకు ముప్పు మొదలవుతుందని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏ మట్టం స్థాయిలో ఏ గ్రామం ప్రభావితమవుతుందనే వివరాలను నీటిపారుదలశాఖ పోర్టల్లో ఉంచినట్లు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ తెలిపారు. గోదావరి, కృష్ణా పరీవాహకాల్లోని ప్రాజెక్టుల వద్ద ఇంజినీర్లను అప్రమత్తం చేశామన్నారు. అశ్వారావుపేట మండలంలో వరదలకు కొట్టుకుపోయిన పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణ విషయంలో అలసత్వం వహించిన ఇంజినీర్లపై చర్యలకు నీటిపారుదలశాఖ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కొత్తగూడెం సర్కిల్ సీఈ శ్రీనివాసరెడ్డి పంపించిన నివేదిక ప్రకారం ఈఈ, డీఈఈ, ఏఈఈలపై చర్యలకు ఈఎన్సీ అనిల్‌కుమార్ ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఒకటి రెండు రోజుల్లో క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

## మేడిగడ్డకు భారీగా వరదనీరు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద ప్రవాహం పోటెత్తుతోంది. తెలంగాణతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండటంతో గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సోమవారం బరాజ్ ఇన్‌ఫ్లో 8,68,850 క్యూసెక్కులకు పెరిగింది. బ్యారేజీలో 85 గేట్లు ఎత్తి 8,68,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా అన్నారం బరాజ్‌కు 17,200 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. భారీ వర్షాల నేపథ్యంలో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులు జలకళలను సంతరించుకుంటున్నాయి. వరద నీటి తీవ్రతకు పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కాగా, ములుగు జిల్లాలో కురిసిన వర్షాలకు రాళ్లవాగు ప్రవాహానికి బండారు పల్లి వద్ద రహదారి కొట్టుకు పోయింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోనేం దుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంత్రి వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఆర్ అండ్ బీ డీఈ. రఘువీర్, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రవేశంలో నిర్మల చరిత్ర

## అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత

## మరోమారు ఎవ్వరికీ అందనంతగా రికార్డు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న మంగళవారం మరోమారు పార్లమెంట్‌లో 2024-25 బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతున్నారు. మోదీ 3.0 సర్కారులో ఆమె ప్రవేశపెడుతున్న మొదటి బడ్జెట్ కాగా, ఆమె మొత్తంగా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి, మహిళా మంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. గతంలో ఉన్న రికార్డునలు తిరగరాయబోతున్నారు. మొత్తంగా చూస్తే ఆమె ప్రవేశపెడుతున్న ఏడో కేంద్ర బడ్జెట్ ద్వారా తన పేరును చరిత్రలో లిఖించుకో బోతున్నారు. ఇప్పటికే నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఐదు పూర్తిస్థాయి బడ్జెట్ లు సమర్పించగా.. ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.. ఇప్పుడు ఆరోసారి పూర్తిస్థాయి బ్జడెట్ ను ప్రవేశబెట్టి.. మరో రికార్డును తిరగరాయనున్నారు. ఇంతకుముందు వరుసగా ఐదు కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టిన మొరార్జీ దేశాయ్, అరుణ్‌జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్‌సిన్హా, మన్మోహన్‌సింగ్‌ను ఆమె అధిగమించనున్నారు. 1959 నుంచి 1964 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్న మొరార్జీ దేశాయ్ ఐదుమార్లు పూర్తి బడ్జెట్లు, ఒక మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తంగా మొరార్జీ దేశాయ్ అత్యధికసార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఇన్నాళ్లు అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మొరార్జీ దేశాయ్ పేరు మీదే ఉంది. దీనిని ఎవ్వరూ బ్రేక్ చేయలేదు.. అయితే.. తాజా బడ్జెట్ తో నిర్మలా సీతారామన్ వరుసగా ఆరుసార్లు పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనతను సాధించబోతున్నారు. వాస్తవానికి ఇందిరా గాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళ నిర్మలా సీతారామన్.. ప్రధాని హోదాలో ఉంటూ నాడు ఇందిరా గాంధీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. స్వతంత్ర భారతదేశంలో తొలి పూర్తిస్థాయి మహిళా ఆర్థిక మంత్రిగా ఎక్కువ కాలం కొనసాగిన నేతగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే రికార్డును నమోదు చేసుకున్నారు.వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టడంలోనూ నిర్మల సీతారామన్ కొత్త పోకడలు తీసుకొచ్చారు. సంప్రదాయ బ్రీఫ్‌కేస్ విధానానికి ఆమె మంగళం పాడారు. జాతీయ చిహ్నంతో కూడిన ఖాతా పుస్తకం తరహాలో ఉండే బ్యాగులో ఆమె బ్జడెట్ పత్రాలు తీసుకొచ్చే సంప్రదాయానికి ఆమె శ్రీకారం చుట్టారు. 2019లో తొలి బ్జడెట్ నుంచి ఆమె ఖాతా బుక్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పటి వరకు అతి సుదీర్ఘ బ్జడెట్ ప్రసంగం రికార్డు, అతి స్వల్ప ప్రసంగం రికార్డు కూడా నిర్మలా సీతారామన్ పేరిటే ఉన్నాయి. 2020లో ఆమె చేసిన బడ్జెట్ ప్రసంగం రెండు గంటల 40 నిమిషాలు సాగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ఆమె చేసిన 57 నిమిషాల ప్రసంగం ఇప్పటి వరకు చేసిన ప్రసంగాల్లో అత్యల్పమైనది. నిర్మలా సీతారామన్.. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఆమెను కొనసాగుతున్నారు. మోదీ త్రీ పాయింట్ ఓ లో మొత్తం ఐదేళ్ల కాలానికి ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ కొనసాగితే అది కూడా ఒక రికార్డవుతుంది.. ప్రస్తుతం నిర్మలా సీతారామన్ కర్ణాటక నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# వివాదంలో ఐఏఎస్ స్మితా సబర్వాల్

## సివిల్స్ ఎంపికలో వికలాంగ కోటాపై పోస్ట్

## తేనెతుట్టెను కదపడంతో పలువురు విమర్శలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): ట్రైనీ ఐఎఎస్ అధికారి పూజా ఖేద్కర్ వివాదం తర్వాత ఇప్పుడు సివిల్ సర్వీసెస్ ఎంపిక విధానం గురించి కొత్త చర్చ మొదలైంది. ఈ వివాదం నేపథ్యంలో తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ ఐఏఎస్‌లో వికలాంగుల కోటాపై తన అభిప్రాయాలను సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్'లో పంచుకున్నారు. ఈ చర్చ ప్రస్తుతం ఊపందుకుంది. వైకల్యం ఉన్న పైలట్‌ను ఎయిర్‌లైన్ నియమించుకుంటుందా? లేదా మీరు వైకల్యం ఉన్న సర్జన్‌ని విశ్వసిస్తారా అంటూ పోస్ట్ చేశారు. సివిల్ సర్వీసెస్ అధికారుల బాధ్యత అనేది ఫీల్డ్ వర్క్, పన్నులు విధించడం, ప్రజల మనోవేదనలను నేరుగా వినడం వంటివి ఉంటాయి. కాబట్టి ఈ ప్రీమియర్ సర్వీస్‌కు ఈ కోటా అవసరమా అని తన అభిప్రాయాలను వెల్లడించారు. స్మిత సబర్వాల్ పోస్ట్ చూసిన నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. వికలాంగుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న కార్యకర్తలు ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శిస్తున్నారు. వికలాంగులను 'సంకుచిత దృక్పథం'తో చూడరాదని, వారి అర్హతపై ఇలా మాట్లాడటం సరికాదని అంటున్నారు. దీనిపై శ్రీకాంత్ మిర్యాల అనే రచయిత, సైకియార్టిస్ట్ ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

# ప్రజలు బుద్ధ చెప్పినా మారని జగన్

## తత్వం బోధపడినట్లు లేదని పవన్ వ్యాఖ్య

అమరావతి,జూలై 22 (ప్రజా మంటలు): ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి శాసనసభ పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు చెప్తూ కుట్రలకు తెరలేపుతున్నారని విమర్శించారు. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ, గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలమని ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం అతని అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. ఎల్లకాలం అధికారంలో కొనసాగుతామనే భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా ఇంకా తనే సీఎం అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. తాను, జనసేన పార్టీ నూటికి నూరు శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. చంద్రబాబు అధ్యక్షతన శాసనసభా పక్షం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు.

# వైభవంగా మహంకాళి బోనాలు

## భవిష్యవాణి వినిపించిన మాతంగి - విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి



హైదరాబాద్, (ప్రజా మంటలు): సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి సిఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించాలి. అలాగే సిఎస్ శాంతి కుమారి బోనం సమర్పించారు. ఇకపోతే సోమవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు. బోనం, వడి బియ్యం, చీర సారెలతో అమ్మవారికి మొక్కులు సమర్పించు కున్నారు. బోనాల సందర్భంగా రంగం భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. రెండోరోజు సోవారం తెల్లవారు జాము నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. వడి బియ్యం, చీర సారెలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. 'నాకు సంతోషంగా ఉంది. నాకు కావాల్సిన పూజలన్నీ అందిస్తున్నారు. బాలికలు, యువతులు, మహిళలు ఇలా ఎవరు బోనం సమర్పించినా స్వీకరిస్తా. పంటలు బాగా పండుతాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కోరినన్ని వర్షాలు కురుస్తున్నాయి. నన్ను చూడాలంటే 48 గంటలు కష్టం అంటున్నారు. ఆమాత్రం కష్టపడలేరా?. ఏమి తెచ్చినా ఆనందంగా తీసుకుంటా. ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతా. ప్రజలను చల్లగా కాపాడుకుంటా. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా. నా రూపాన్ని పెట్టండి. నారూపాన్ని తప్పకుండా పెట్టించుకుంటా, నిలబెట్టుకుంటా. నా గ్రామ ప్రజలందరూ చల్లని సాగపడుతున్నారు.. అంటూ స్వర్ణలత భవిష్యవాణిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా, రంగం నేపథ్యంలో మహంకాళి అమ్మవారి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అంతకుముందు అంబారీ ఊరేగింపు అందరినీ ఆకట్టుకున్నది. సాయంత్రం 7 గంటలకు ఫలహారం బండ్ల ఊరేగింపుతో బోనాల జాతర ముగియనుంది.

# రసవత్తరంగా మారిన ఎన్నికలు

- తెరపైకి మిచెల్ ఒబామా పేరు
- అమెరిక అధ్యక్ష రేసులోకి అనూహ్యంగా ఒబామా సతీమణి
- కమలా హారిస్‌కు మద్దతు తెలిపిన అధ్యక్షుడు జోబైడెన్
- తొలిసారి రేసులో భారత సంతతి అమెరికా మహిళ



న్యూయార్క్,జూలై22 (ప్రజా మంటలు): అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఆసక్తికరంగ ఆమారబోతున్నాయి. ట్రంప్‌కు పోటీగా మారోమారు బరిలిలో నిలవాలనుకున్న ప్రస్తు అధ్యక్షుడు జో బైడెన్ బరినుంచి తప్పుకున్నారు. తన మద్దతును ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ప్రకటించారు. అనూహ్యంగా ఇప్పుడు తెరపైకి మాజీ అధ్యక్షుడు ఒబామా సతీమణి మిషెల్ ఒబామా పేరు కూడా వచ్చింది. భారతీయ మూలాలున్న కమలా హారిస్ అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచినట్లు వార్తు రావడం, మిషెల్ కూడా రంగంలోకి వచ్చినట్లు తేలడంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ 2024 అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని నిర్ణయించగా, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌కి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. 81 ఏళ్ల బైడెన్ వయోభారంతో, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దేశ ప్రయోజనాల కోసం తాను పోటీ నుంచి తప్పు కొంటున్నట్లు ప్రకటించారు. డెమొక్రాట్ల సీనియర్ల ఒత్తిడిని గౌరవిస్తున్నట్లు వ్యాఖ్యానిం చారు. అయితే డెమొక్రాట్ల నుంచి కమలా హారిస్‌కే అనూహ్యమైన మద్దతు లభిస్తోంది. కాలిఫోర్నియాలోని జమైకా-అమెరికన్ ప్రొఫెసర్ డోనాల్డ్ జె హారిస్, తమిళ జీవశాస్త్రవేత్త శ్యామాల గోపాలన్ దంపతులకు కమలా దేవి హారిస్1964 అక్టోబర్ 20న జన్మించారు. కమలా హారిస్ భారత సంతతి మహిళగా గుర్తింపు పొందారు. అయితే ఆమె తల్లిదండ్రులు కొన్నాళ్లకే విడాకులు తీసుకున్నారు. అనంతరం కమలా తన తల్లితో కలిసి జీవిస్తున్నారు. ఆమె తన బ్యాచిలర్ డిగ్రీ కోసం చారిత్రాత్మక ఆల్ బ్లాక్ కళాశాల అయిన హోవార్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. కమలా హారిస్ పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్రంలో చేరారు. 1990 లో బార్ అసోసియేషన్ సభ్యురాలిగా మారి, అదే ఏడాది కాలిఫోర్నియాలో డిప్యూటీ డిస్టిక్ట్ అటార్నీగా వృత్తిని ప్రారంభించారు. 2003లో శాన్?ఫ్రాన్సిస్కో డిస్టిక్ట్ అటార్నీగా ఎన్నికయ్యారు. 2007 చివరలో, అప్పటికే జిల్లా న్యాయవాదిగా పనిచేస్తూ.. అధ్యక్ష బరిలో నిలిచిన బరాక్ ఒబామాకు మద్దతు తెలిపారు. ఒబామా అధ్యక్షుడైన తర్వాత 2010లో ఒకసారి, 2014లో మరోసారి అటార్నీ జనరల్‌గా విధులు నిర్వహించారు. 2017లో ఆమె తన స్వరాష్ట్రం నుంచి జూనియర్ యూఎస్ సెనేటర్ అయ్యారు. ఆరోగ్య సంస్కరణలు, పన్ను,వలసదారులకు పౌరసత్వం, తుపాకీ నియంత్రణ చట్టాల మీద ప్రచారాలతో ఆమె పేరు ప్రపంచ వ్యాప్తంగా ఒక్కసారిగా మార్మోగిపోయింది. సెనేట్‌లో పనిచేసిన రెండో ఆఫ్రికన్ అమెరికన్, తొలి ఆగ్నేయాసియా మహిళగా గుర్తింపు పొందారు. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన కమలా హారిస్, జో బైడెన్‌కు మద్దతుగా రేసు నుంచి తప్పుకున్నారు. అనంతరం ఆయన పాలనలో వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా అమెరికా అధ్యక్ష బరిలో దిగుతున్నారు. ఆగస్ట్‌లో జరగనున్న ఈవెంట్‌లో డెమొక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. ఈ నామినేషన్‌లో గెలిస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న తొలి భారత సంతతి మహిళగా కమలా హారిస్ చరిత్ర సృష్టిస్తారు.అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధిస్తే, దేశానికి మొదటి భారతీయ సంతతి మహిళ అధ్యక్షురాలు కాగలరు. 'అమెరికా అధ్యక్ష రేసులో నిలిచేందుకు అధ్యక్షుడి ఆమోదం పొందడం గౌరవంగా ఉంది,' అని కమలా పేర్కొన్నారు. జో బైడెన్ కన్నా కమలా హారిస్‌ను ఓడించడమే చాలా సులభం అని ట్రంప్ వ్యాఖ్యానించడం తో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. వైట్ హౌస్ రేసు నుండి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసించారు. బైడెన్ తీసుకున్న నిర్ణయం దేశంపై ఆయనకున్న ప్రేమను చాటుతోందని ఒబామా వ్యాఖ్యానించారు. రెండోసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయనకు అన్ని అర్హతలు ఉన్నాయని.. అయినప్పటికీ ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా బైడెన్ అంతర్జాతీయ వేదికపై అమెరికా గొప్పతనాన్ని ఇనుమడింపజేశారని, నాటోను పునరుజ్జీవింపజేసినట్లు తెలిపారు.ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఏకం చేశారన్నారు. అయితే రానున్న రోజుల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని, అధ్యక్ష అభ్యర్థి ఎంపికలో డెమొక్రటిక్ పార్టీ ఆచితూచి అడుగులు వేయాలని అప్రమత్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ని అధ్యక్ష బరిలో నిలపాలని ఆ పార్టీ ఆలోచిస్తున్నా.. ఒబామా ఈ అంశాన్ని లేవనెత్తకపోవడం, అభ్యర్థి ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని అనడం పార్టీలో చర్చనీయాంశం అవుతోంది. కమలా హారిస్ అభ్యర్థిత్వానికి బైడెన్ మద్దతు ప్రకటించగా.. ఒబామా మాత్రం ఇప్పటివరకు ఆమెకు మద్దతు ప్రకటించకపోగా.. కొత్త నామినీ ఎంపిక కోసం సరైన పక్రియతో ముందుకు రావాలని పిలుపునివ్వడం చర్చనీయాంశంగా మారింది. ఒబామాను హారిస్‌కు మెంటార్‌గా చెబుతుంటారు. డెమోక్రటిక్ పార్టీకి చెందిన మరో కీలక నేత నాన్సీ పెలోసీ సైతం కమలా హారస్‌కు మద్దతు ప్రకటించక పోవడంతో పార్టీలో అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. 2007లో జిల్లా న్యాయవాదిగా పనిచేస్తూ.. అధ్యక్ష బరిలో నిలిచిన బరాక్ ఒబామాకు కమలా.. మద్దతు తెలిపారు. ఒబామా అధ్యక్షుడైన తర్వాత 2010లో ఆమె అటార్నీ జనరల్‌గా విధులు నిర్వహించారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య మిషెల్ ఒబామా ను బరిలో నిలుపుతారనే ఊహాగానాలు కూడా బలపడుతున్నాయి. పోటీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు బైడెన్ ప్రకటించిన తరువాత మిషెల్ ఒబామా పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా నిలిచింది. ఓ వైపు కమలా హ్యారిసే డెమొక్రటిక్ పార్టీ తరఫున పోటీలో ఉంటుందని అంతా అనుకుంటుండగా.. మిషెల్ ఒబామా పేరు బయటకి రావడం గమనార్హం. ఆమె అభ్యర్థిత్వానికి పార్టీలోని చాలా మంది అనుకూలంగా ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మూడు నెలలు ముందు ఆగస్టులో జరిగే డెమోక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఆ పార్టీ అభ్యర్థిగా మిషెల్ ఒబామాను ప్రకటించే అవకాశాలున్నాయని డెమోక్రాట్లు అభిప్రాయపడుతున్నారు. ది సెంటర్ స్క్వేర్ ఓటర్స్ వాయిస్ ఇటీవలే నిర్వహించిన సర్వే ప్రకారం.. అమెరికా ఓటర్లు తమ తదుపరి అధ్యక్ష అభ్యర్థిగా మిషెల్‌నే కోరుకుంటునట్లు తేలింది. ఈ సర్వేలో కమలా హారిస్ కంటే మిషెల్‌కే ఎక్కువ మద్దతు లభించింది. కమలా హారిస్ అభ్యర్థిత్వానికి బైడెన్ మద్దతు ప్రకటించగా.. ఒబామా మాత్రం ఇప్పటివరకు ఆమెకు మద్దతు ప్రకటించకపోగా.. కొత్త నామినీ ఎంపిక కోసం సరైన పక్రియతో ముందుకురావాలని పిలుపునివ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఒబామా లెక్కలు వేరేగా ఉన్నాయని.. తన భార్యను అధ్యక్ష బరిలోకి దింపడానికే కమలాకు మద్దతు ప్రకటించట్లేదని అంతర్గతంగా చర్చ నడుస్తోంది. సాధారణంగా అమెరికాకు ఒక్కరు గరిష్ఠంగా రెండుసార్లు అధ్యక్షులుగా వ్యవహరించొచ్చు. ఒబామా రెండు పర్యాయాలు అమెరికా అధ్యక్షుడిగా పని చేశారు. ఇదే సమయంలో మిషెల్ ఒబామాకు నెటిజన్ల నుంచి మద్దతు వస్తోంది. ట్రంప్‌ని ఓడించగల ఒకే ఒక్క వ్యక్తి మిషెల్ అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'దయచేసి మిషెల్ ఒబామాపై దృష్టి పెట్టండి. కమలా హారిస్‌ని పోటీలో నిలపకండి. ఆమెకు ప్రజా సమస్యలు పట్టవు. ట్రంప్‌ని ఓడించలేరు' అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. డెమోక్రటిక్ నేషనల్ కమిటీ కన్వెన్షన్ ఆగస్టు 19న చికాగోలో ప్రారంభం కానుంది. నవంబర్‌లో జరిగే సాధారణ ఎన్నికలకు తమ అభ్యర్థిని ఎన్నుకునేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 4 వేల మంది ప్రతినిధులు ఇక్కడ సమావేశమవుతారు. ఆ తరువాత అభ్యర్థులు అధ్యక్ష బరిలో నిలుస్తున్నట్లు నామినేషన్‌లు సమర్పిస్తారు. నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com